# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు          చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్   సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) శుక్రవారం09 ఆగస్టు 2024   పేజీలు : 12

Digital Edition







## కర్ణాటక సీఎంతో పవన్ కళ్యాణ్ భేటీ

### ఏపీకి కర్ణాటక నుండి ఎనిమిది కుంకీ ఏనుగులు

**ప్రజా గొంతుక డెస్క్**



పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగులు తరచూ బీభత్సం సృష్టిస్తుంటాయి. గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి వస్తూ పంట పొలాలను నాశనం చేయడంతోపాటు.. మనుషుల ప్రాణాలను కూడా తీస్తుంటాయి. ఇలాంటి ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమివేసేందుకు అటవీశాఖ అనేక చర్యలు చేపట్టింది. కానీ.. ఆ ప్రయత్నాలేవీ ఫలించకపోవడంతో ఏనుగుల సమస అటవీశాఖ అధికారులకు పెద్ద టాస్కా మారుతోంది. దాంతో.. ఏనుగుల బీభత్సకాండపై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టింది. ఎలాగైనా ఏనుగుల సమస్యకు చెక్ పెట్టాలని నిర్ణయించిన ఏపీ ప్రభుత్వం.. కుంకీ ఏనుగులతో వాటిని తరిమివేయొచ్చని అధికారులు చెప్పడంతో ఆ దిశగా అడుగులు వేసింది. కుంకీ ఏనుగుల కోసం అన్వేషణ మొదలు పెట్టి.. కర్నాటకలో ఉన్నట్లు తెలుసుకున్నారు. వాటిని ఏపీకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు.దానిలో భాగంగానే.. బెంగళూరులో పర్యటించిన అటవీశాఖ మంత్రిగా ఉన్న.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్.. కర్నాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డికే శివకుమార్తో భేటీ అయి.. ఏడు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా.. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల్లోని ఏనుగుల బెడదను కర్నాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బీ ఖండ్రే దృష్టికి తీసుకెళ్లాడ ఏనుగులు గ్రామాల్లోకి వచ్చి పంటలను నాశనం చేయడంతోపాటు.. ప్రజల ప్రాణాలు తీస్తున్నాయని ఆయనకు తెలియజేశారు. గ్రామాల్లోకి వచ్చి బీభత్సం సృష్టించే ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దాంతో.. కర్నాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కర్నాటక అటవీశాఖ మంత్రి– పవన్ కళ్యాణ్ సమావేశం తర్వాత.. ఏపీకి ఎనిమిది కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది కన్నడ ప్రభుత్వం. ఇక.. ఈ కుంకీ ఏనుగులు అనేవి శిక్షణ పొందిన ఏనుగులు. వీటిని అడవి ఏనుగులను ట్రాప్ చేయడానికి వినియోగిస్తారు.

## మెజార్టీ లేకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి పోటీ

**ప్రజా గొంతుక డెస్క్**



ఎమ్మెల్సీ ఎన్నికలో మెజార్టీ లేకుండా టీడీపీ పోటీ చేస్తుందంటే దాని అర్థం ఏంటి?.. కొనుగోలుచేసి ఎమ్మెల్సీ ఎన్నికలో గెలవాలని చూస్తోందని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నర్సీపట్నం, పెందుర్తి, పాయకరావుపేట నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో నియోజకవర్గం ఎంపీటీసీ, జడ్పీటీసీలతో సమావేశమయ్యారు.సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ,ముఖ్యమంత్రిగాఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తిఏం చేస్తున్నాడన్నదానిపై సమాజం చూస్తుంది. కాని చంద్రబాబులోఅలాంటి విలువలు లేవు. చంద్రబాబు లాంటి దుర్మార్గుడితోయుద్ధంచేస్తున్నాం. 2024 ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలను మోసంచేశాడు. సూపర్ సిక్స్ హామీ ఇచ్చాడు, కాని మోసం చేస్తున్నాడు.నీకు రూ.15వేలు, నీకు రూ. 18వేలు అని ప్రచారం చేశాడు.ఎన్నికల్లో చంద్రబాబులా హామీలు ఇవ్వాలని నాపై ఒత్తిడితెచ్చారు. మనం అబద్ధాలు చెప్పి, ఆ కిరీటాన్ని మనం నెత్తినపెట్టుకుంటే మనకు ఏం సంతృప్తి వస్తుంది" అంటూ వైఎస్ జగన్వ్యాఖ్యానించారు.

## భారత్ ఖాతాలో మరో పతకం

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్లో భారత్ ఖాతాలో మరొ పతకం వచ్చి చేరింది. గురువారం జరిగిన కాంస్య పతక పోరులో భారత హాకీ జట్టు స్పెయిన్పై 2-1 తేడాతో విజయం సాధించింది. తద్వారా కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. తాజా పతకంతో పారిస్ ఒలింపిక్స్ లో భారత్ సాధించిన మొత్తం పతకాల సంఖ్య 4కి చేరింది. కాగా వరుసగా రెండో ఒలింపిక్స్లో భారత్కు కాంస్యం రావడం విశేషం. టోక్యో ఒలింపిక్స్లోనూ భారత్కు కాంస్య పతకం దక్కింది. సుమారు 47 ఏ తర్వాత భారత హాకీ జట్టు వరుసగా 2 ఒలింపిక్స్లో పతకాలు సొంతం చేసుకుంది. ఓవరాల్ గా ఒలింపిక్స్ లో హాకీ జట్టుకు ఇది 13వ పతకం. కాగా ఈ మ్యాచ్ తొలి క్వార్టర్లో భారత్, స్పెయిన్ జట్లు పోటా పోటీగా ఆడాయి. రెండు జట్ల ఆటగాళు ్ల గోల్స్ చేయడానికి గోల్ పోస్ట్ పై పదే పదే దాడులు చేశారు. అయితే ఇరు జట్ల డిఫెన్స్ కూడా బలంగా ఉండడంతో మొదటి క్వార్టర్ లో గోల్స్ ఏమీ నమోదు కాలేదు.

## సీఎంకు రూ. కోటి చెక్ అందజేసిన చిరంజీవి


**ప్రజా గొంతుక డెస్క్**



టాలీవుడ్ నుంచి వయనాడ్లో ప్రకృతి సృష్టించిన బీభత్సం నిమిత్తం ఎందరో సెలబ్రిటీలు విరాళం ప్రకటించి తమ గొప్ప మనసును చాటుకున్నారు. వారిలో కోటి రూపాయలు , సీఎం రిలీఫ్ ఫండ్కి విరాళంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. వారు ప్రకటించిన కోటి రూపాయల చెక్కు మెగాస్టార్ చిరంజీవి గురువారం కేరళకు వెళ్లి స్వయంగా ముఖ్యమంత్రి పినరయి విజయనికి అందజేశారు.వారం రోజుల క్రితం కేరళలోని వయనాడ్ లో ప్రకృతి సృష్టించిన బీభత్సం అంత ఇంతా కాదు, ప్రతి ఒక్కరిని కలిచివేసింది. ఈ విపత్కర సమయంలో తమ వంతు బాధ్యతగా స్పందించి సెలబ్రిటీలు ఎందరో అక్కడి ప్రభుత్వానికి విరాళాలను అందజేస్తున్నారు. టాలీవుడ్ నుంచి కూడా ఎందరో సెలబ్రిటీలు విరాళం ప్రకటించి తమ గొప్ప మనసును చాటుకున్నారు. వారిలో కోటి రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్కి విరాళంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి, చరణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. వారు ప్రకటించిన కోటి రూపాయల చెక్కు మెగాస్టార్ చిరంజీవి గురువారం కేరళకు వెళ్లి స్వయంగా ముఖ్యమంత్రి పినరయి విజయన్ కి అందజేశారు.

## ఏపీలో "జన్మభూమి" పునఃప్రారంభం..

ప్రజా గొంతుక డెస్క్



తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం గతంలో చేపట్టిన 'జన్మభూమి'ని ఆంధ్రప్రదేశ్లో పునఃప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో టీడీపీ పొలిట్బ్యూరో సమావేశం గురువారం అమరావతిలో జరిగింది.అతి త్వరలో 'జన్మభూమి 2'ని ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు.అలాగే పార్టీ కొత్త సభ్యత్వ కార్యక్రమాన్ని కూడా అతి త్వరలో ప్రారంభించాలని పొలిట్బ్యూరో కమిటీ నిర్ణయించింది. ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్గా చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై నేతలు విస్తృతంగా చర్చించారు.తొలి దశ నామినేటెడ్ పోస్టులను అతి త్వరలో ఎన్నుకోవాలని పొలిట్బ్యూరో సభ్యులు నిర్ణయించారు. సిఫార్సులపై ఆధారపడే వారికి కాకుండా కష్టపడి పనిచేసే పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని అంగీకారం కుదిరింది. పొత్తులో భాగంగా జేఎస్పీ, బీజేపీ నేతలకు నామినేటెడ్ పదవులు వస్తాయని కూడా ప్రస్తావించారు

## సుంకిశాల పాపం బీఆర్ఎస్ పార్టీదే

**ప్రజా గొంతుక డెస్క్**



మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు సుంకిశాల పాపం బీఆర్ఎస్ పార్టీదే అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని మండిపడ్డారు.బీఆర్ఎస్ హయాం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. నాసిరకమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందని తెలిపారు.కూలే గోడలు కట్టించి మరొకరిపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .తమ తప్పిదాలు, పాపాలను మరొకరిపై రుద్దేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 2021లో చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిందని, సాగర్లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారని భట్టి తెలిపారు.బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల ప్రాజెక్టు చేపట్టారని విక్రమార్క తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల ప్రాజెక్టు చేపట్టారని విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లోని టీజీ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో వర్షాల దృష్ట్యా చేపటాల్సిన చర్యలపై డిప్యూటీ సీఎం : సమీక్షించారుఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సుంకిశాల ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే చేపట్టారు. సాగర్ నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారు. నీళ్ల కోసమే కదా సాగర్ కట్టింది. గత ప్రభుత్వ ప్రాజెక్టు డిజైన్లు ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో దీని ద్వారా అర్థమవుతోందన్నారు .మీ(బీఆర్ఎస్) కట్టడాలు మీ పాలన ఏ రకంగా ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. సుంకిశాల ప్రాజెక్టు మేం కట్టింది కాదు, మా హయాంలో చేపట్టిన ప్రాజెక్టు కాదు. మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం మీ(బీఆర్ఎస్)కే చెందుతుందని వ్యాఖ్యానించారు.

## వర్ఫ్ ఆస్తులను లాక్కునే కుట్ర..

## ఒవైసీ సంచలన ఆరోపణలు

ప్రజా గొంతుక డెస్క్



వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రం జేపీసీకి పంపడంపై ఎమ్ఐఎమ్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...వర్ఫ్ ఆస్తులను లాక్కునేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పుడే కాదని.. స్పీకర్ జేపీసీని ఏర్పాటు చేసిన తర్వాత మాట్లాడుతా అని అన్నారు. అంతకుముందు లోక్సభలోనూ ఒవైసీ బిల్లును వ్యతిరేకించారు.

సవరణలు చేయడానికి ఈ సభకు అర్హత లేదని అన్నారు. ఎమ్ఐఎమ్తో పాటు కాంగ్రెస్, సమాజ్ వాదీ, తృణముల్ కాంగ్రెస్, వామపక్షాలు, ఎంఐఎం సహా ముస్లిం పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ క్రమంలోనే ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ – జేపీసీకి పంపించాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో అందుకు అంగీకరించిన కేంద్రం.. ఈ వర్ఫ్ చట్ట సవరణ బిల్లును జేపీసీకి పంపిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

## గ్రామ పంచాయతీ కీ బ్లీచింగ్ పౌడర్ మరియి బల్బ్ లు ఓల్డర్స్ అందించిన...



అధ్యక్షులు కావటి రాజు యాదవ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

బయమ్మపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి బ్లీచింగ్ పౌడర్ మరియి బల్బ్ లు ఓల్డర్స్ అందించిన యాదవ సంగం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ ఈ సందర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ,,గ్రామంలో ని ప్రజలు కొందరు విడిదిపాలు వెలగడం లేదని చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని మరియు బావులలో బ్లీచింగ్ పౌడర్ చేయడం లేదని తన దృష్టికి తీసుకు రాగ వెంటనే స్పందించి 2 బ్లీచింగ్ పౌడర్ బాగ్స్ మరియు 50 బల్బులు మరియు 20 ఓల్డర్స్ గ్రామ పంచాయతి కార్యదర్శి శ్రీను యాదవ్ కు సుమారు10.వేల విలువ గల సామాగ్రిని అందజేయడం జరిగినది మరియు ప్రజలందరూ ఈ సీజన్ లో వేడి చల్లార్చిన నీరు త్రాగాలని ఇంటిని ఇంటి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముక్యంగా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపినారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనుయాదవ్ మాట్లాడుతూ, మా గ్రామ పంచాయతీ కి సామాగ్రి అందించినందుకు కావటి రాజుయాదవ్ కి మా గ్రామ ప్రజల తరుపున మరియు గ్రామపంచాయతీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు అని తెలిపారు, ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ తెలుసురి కొమురయ్య యాదవ్.మాజీ సర్పంచ్ పడాల రాజు. పంచాయతీ కార్యదర్శులు బానుప్రసాద్, శ్రీనుయాదవ్, వేణు, కారోబార్ బకరాపు కుమారస్వామి యాదవ్, నాయకులు ఆలేటి శ్రీనివాసరెడ్డి, గాలి రాజుయాదవ్,ఆలేటి సంపత్ రెడ్డి,మద్దూరి లింగయ్య యాదవ్, గాలి చేరలు యాదవ్, గిరాం చందర్రావు,మద్దూరి కొమురయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వచ్ఛదనయ-పచ్చదనం కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం మాటూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఎహె వీరబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛదనయపచ్చదనం మరియు డి వాటర్ -పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పల్లెలు-పల్లె ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.పిచ్చి మొక్కలను తొలగించి మంచి గాలిని ఇచ్చు మొక్కలను ఇంటి పరిసరాలలో పెంచుకోవాలి. ఇంటి పరిసరాలలో ఆకుకూర మొక్కలు కూరగాయ మొక్కలు పెంచుకోవాలి బంతిపూల మొక్కలు తులసి మొక్కలు పండ్ల నిచ్చు మొక్కలు పెంచుకోవాలిఇంటి పరిసరాలలో ఉండే వర్షపు నీటి నిలువలు అనగా డ్రమ్ములు ప్లాస్టిక్ వస్తువులు రోలు టైర్లు కూలర్లు పాత మట్టి కుండలు వాటిని తొలగించాలి నిలువ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించి గాబులను డి వాటర్ చేయాలి అని సూచించడం జరిగినది డి వాటర్ రింగ్ చేయడం వలన దోమలు పుట్టకుండా కుట్టకుండా చేయాలి సాయంత్రం వేళలో ఇంటి కిటికీలు తలుపులు మూసి ఉంచాలి పడుకునే సమయంలో పూర్తి దుస్తులను ధరించాలి. దోమల వలన కలిగే డెంగ్యూ చికెన్ గునియా మలేరియా బోదకాలు మెదడువాపు జీ కా వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని సూచించడం జరిగినదిఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాస్ శరత్ బాబు హెచ్ ఈఓ సతీష్ కుమార్ హెచ్ ఎస్ నిర్మల జ్యోతి డి ఈ ఓ కిరణ్ బాబు మరియు వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగినది.

## రెజ్లర్ వినేష్ పొగట్ పై అనర్హత వేటు బాధాకరం

సాంకేతిక కారణాలతో పోటీ నుంచి తప్పించడం దురదృష్టకరంభారత రెజ్లర్లపై ఏదో కుట్ర జరుగుతుంది పోగట్ అనర్హత పట్ల భారత రెజ్లింగ్ సమాఖ్య విచారణ జరిపించాలి మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-
పారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ క్రీడా పోటీలలో భారత పతక ఆశదారి రెజ్లర్ దినేష్ పోగట్ అనర్హత వెనుక కచ్చితంగా ఏదో కుట్ర ఉందని,ఆమెను పోటీల నుంచి తప్పించడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినేష్ పోగట్ ఫైనల్ బవుట్ ఎప్పుడేప్పుడు అని ఎదురుచూస్తున్న సమయంలో పోగొట్ పై అనర్హత వేటు వేయడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని అన్నారు.స్వర్ణ పథకం లేదా కాంస్య పథకం ఖాయం అనుకున్న సమయంలో ఫైనల్ బోటు ముందట 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉందని సాకు చూపి అనర్హత వేటు వేయడం సమంజసం కాదని ఆయన మండి పడ్డారు.పొగట్ పై అనర్హత వేటు తనను చాల బాధించిందని కన్నీటి పర్యంతమయ్యారు.23 సంవత్సరాల సుదీర్ఘ క్రీడా కెరియర్లో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొంటే తప్పా ఈ స్థాయికి చేరుకోలేరని ఆ కష్టం,భాద క్రీడాకారులకే తెలుస్తుందని అన్నారు.100 గ్రాముల బరువును తగ్గించుకునేందుకు ఒలంపిక్ కమిటీ ఒక అవకాశం ఇచ్చి ఉండాల్సిందన్నారు.బంగారు పతకవేటలో ఉన్న వినేష్ పోగట్ లాంటి అథ్లెట్ల విషయంలో ఎప్పటికప్పుడు బరువు చూడాల్సిన కోచ్ లు, న్యూట్రిషనిస్ట్,సహాయ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమై ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై భారత రెజ్లింగ్ సమాఖ్య పూర్తి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.దేశానికి పథకం అందించడం కోసం పోగట్ చేసిన పోరాటం చిరస్మరణీయమని,ఎన్నటికీ మరువలేనిదని ఆయన అభిప్రాయపడ్డారు.

## బాధిత యువకుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కవ్వంపల్లి అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 8: ములుగు జిల్లా, ములుగు మండలం లోని,కాసిందేవిపేట గ్రామంలో ఇటీవ అనారోగ్యంతో మృతి చెందిన యువకుడు ఎడ్ల నితిన్ (26) కుటుంబాన్ని మంత్రి వర్యులు ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు,కాసిందేవిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్నిండ్ల ప్రదీప్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని కలిసి ఓదార్చి, పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, వైస్ చైర్మన్ మద్రి రాజు, ఎండి అజిత్ పాషా మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి, సీనియర్ నాయకులు దుగ్యాల సంపత్ రావు, దేవరనేని సుధాకర్ రావు, దుగ్యాల దేవేందర్ రావు,ఎండి సిరాజ్, కవ్వంపెల్లి సంజీవ, ఇనుముల సుధాకర్ ,ముష్కే రమేష్, తోట నారాయణ, జన్నె రాజయ్య, గుండాల సాంబయ్య, పురుషోత్తం జీవన్, ముత్యం రాజయ్య, కట్ల సతీష్, గుంజే పూర్ణయ్య మేడుదుల కిరణ్, ముసికే భరత్, నరేష్ తదితరులు పాల్గొనీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద...



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం// నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ కుభారీగా ఇన్ ఫ్లో వస్తుండటంతో 22గేట్లు 5 ఫీట్ల 4 గేట్ల 10 ఫీట్ల మేర పైకి ఎత్తి రెండు లక్షల 98 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు 26 గేట్ల ద్వారా వదులుతున్న అధికారులు...

ఇన్ ఫ్లో : 2,69,714 క్యూసెక్కులు...
ఔట్ ఫ్లో : 2,69, 644 క్యూసెక్కులు...
ప్రస్తుత నీటి మట్టం : 585.40 అడుగులు...
పూర్తి స్థాయి నీటి మట్టం : 590 అడుగులు...
ప్రస్తుతం ప్రాజెక్టు లో నీటి నిల్వ 298.5890 టి ఎం సి లు...
ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం : 312

## ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్గొండ జిల్లా//



ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హీరోషియా పై దాడి ఆగస్టు 6న నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఐద్వా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ ఆగస్టు 6న జపాన్ నగరం హీరోషియాపై అమెరికా అనుబాంబు దాడి చేసి 78 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ దాడిలో 1,46,000లకు పైగా జపాన్ పౌరులు చనిపోయారు. ఈ రోజును "హిరోషియా డే" గా పిలుస్తారు. ఇజ్రాయిల్ "గాజా" పై మరియు "వేస్ట్ బ్యాక్" లో పాలస్తిన్యన్లపై దాడి చేసి అక్కడున్న మహిళలను, హతమార్చారు.దీని పాలస్తీనాలోని మహిళలు, పిల్లలపై జరిగిన దాడిగా గుర్తించి ఇజ్రాయిల్ కు, అమెరికాకు వ్యతిరేకంగా ఆగస్టు 6న నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐద్వా వార్డు కార్యదర్శి ఊబిది కోటమ్మ, చన్నమ్మ, మరియమ్మ, జానమ్మ, నిర్మల, సాలమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీచేనేతసెల్,జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన చిన్ని.నాగరాజునిసన్మానించిన...

గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



టిపిసిసిచేనేతసెల్,జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన చిన్ని.నాగరాజుని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ స్వగృహములో సరిత తిరుపతయ్య మరియు మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్,లుశాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగానాగరాజు మాట్లాడుతూ,నాపైనమ్మకం ఉంచి నన్నుజిల్లా చేనేత సెల్ కన్వీనర్ గా ఎన్నిక చేసినందుకు సరిత అమ్మకి, బి యస్ కేశవన్నకిహృదయపూర్వకధన్యవాదాలుతెలియజేస్తూ,చేనేతసమస్యలపైపార్టీపరంగా,ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లేందుకు నా వంతు సహకారం అందిస్తానని చిన్ని.నాగ రాజు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలోవివిధ వార్డులకౌన్సిలర్లు,కాంగ్రెస్,పార్టీనాయకులు,మండలనాయకులుతదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ దనం - పచ్ఛ దనం కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జునసాగర్ నియోజకవర్గం// హాలియా//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హలియ మున్సిపాల్టీ పరిధిలోని 4వ వార్డులో నిర్వహించిన స్వచ్ఛ ధనం-పచ్చ ధనం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ షేక్ సమీన అన్వరుద్దీన్ మొక్కల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఐ,యన్,టి,యు,సీ అద్యక్షులు షేక్ అన్వరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





మధిర మండలం వంగవీడు గ్రామంలో పలువురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు.

1) దర్శి కరుణాకర్ %o/శీ% ప్రసాద్ కు 60/ వేల రూపాయలు.

2) కాశిన అరుణమ్మ %ఓ/శీ% మాధవయ్య కు 42 /వేల రూపాయలు.

3) రాచమళ్ల ఉమా %ఓ/శీ% వెంకటకృష్ణ కు 25/ వేల రూపాయలు.

4) మట్టా ముక్కంటి %o/శీ% తిరుమలయ్యకు 15 / వేల రూపాయలు.

5) బండి ఉమాకాంత్ %o/శీ% రామకృష్ణ కు 15/ వేల రూపాయలను లబ్ధిదారులకు 1,57,000,/ వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారు. ఇప్పటికే వేలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యమందించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని తెలిపారు. త్వరలోనే మధిరలో వంద పడకల ఆసుపత్రిని మల్లు భట్టి విక్రమార్క కృషితో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాసేయస్సే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఐలూరు జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి దర్శి ప్రభాకర్ దర్శి తిరుపతిరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల డివిజన్ లో స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం వెన్నెలగడ్డ చెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి. కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహా, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో ఏ.ఎం.ఓ.ఎచ్. భార్గవ్ నారాయణ,జె.రాజు, రాజు,రాజు, అరవింద్, సతీష్,ఎశ్వంత్,వెంకు,ఝాన్సీ,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,సాయిలు,ప్రభాకర్ రెడ్డి,చక్రి,కూన మహేష్ గౌడ్,అంజయ్య, వీరేశం,నాగదీప్ గౌడ్,బాబీ నీలా, మాధురి,మహేష్, ఈశ్వర్,మూర్తి,శివ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ ఆయుర్వేదిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్...



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లో గురువారం ఉప్పల హరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన కేరళ ఆయుర్వేదిక్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంప్రదాయ వైద్య చికిత్సలలో అతి పురాతనమైనది ఆయుర్వేదం అని అన్నారు. ఆయుర్వేదిక్ విధానాలలో కొన్ని రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నదీం రాయ్, ఎల్లా గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆటో బలరాం, సమ్మయ్య నేత, కుంటి మల్లేష్, కాలే నాగేష్, కాలే గణేష్, కుంట వేణు, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక



# సదస్సును జయప్రదం చేయండి.

యం గిరి సిపిఐ ఎంఎల్( న్యూ డెమోక్రసీ )నేత..
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



అఖిలభారత ఆదివాసి దినోత్సవ%శీ% సందర్భంగా ఆగస్టు 9 10 తేదీల్లో హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ సదస్సుకు అన్ని వర్గాల ప్రజల హాజరై జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎం గిరి విజ్ఞప్తి చేశారు, భారతదేశం సహజ వనరుల దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతుందని ముఖ్యంగా దండకారణ్య ప్రాంతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడవిలో జీవిస్తున్న ఆదివాసి ప్రజలను పాసిస్ట్ మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ కలిసి దండకారణ్యంలో దొరికే అడవి సంపదను నిక్షేపాలను ఉత్తర, దక్షిణ భారతదేశంలో సంపదను వారికి అనుకూలమైన వ్యక్తులు కట్టబెట్టడానికి చట్టాలను రూపొందిస్తూ ముఖ్యంగా ఆదాని అంబానీ కంపెనీలకు ఉపయోగపడే విధంగా పనిచేస్తుంది ప్రజల హక్కులను తాకట్టు పెడుతూ భారతదేశ భవిష్యత్ తరాలకు ఉపయోగపడాల్సిన సంపద కార్పొరేట్ కంపెనీలకు దారా దత్తం చేస్తుంది ఇలాంటి చర్యలను వ్యతిరేకిస్తూ హైదరాబాదులో జరిగే సదస్సును విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

# బొల్లారం మున్సిపల్ కమిషనర్ కి విన్నవించుకుంటున్నాం మిషన్ భగీరథ పేరుతో ప్రధాన రోడ్లు గుంతల గోతులతో అధ్వానంగా ఉన్నాయి

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 08



బొల్లారం మున్సిపల్ కమిషనర్ నమస్కారం బొల్లారం లోని ప్రధాన రోడ్లు అన్నీ గుంతలు,గోతులతో అధ్వాన్నంగా ఉన్నాయి బొల్లారంలో మిషన్ భగీరథ పేరుతో రోడ్లు అన్నీ తవ్వేసారు. గోతులు, గుంతల కారణంగా వాహనాలు పాడైపోతున్నాయి. చాలీచాలని జీతాలతో బతకలేక ఇబ్బందులు పడుతున్న వారు వారి వారి వాహనాలు మరమత్తులు చేయించుకోలేక నానా అగచాట్లు పడుతున్నారు. బొల్లారం లో సుమారు 50 వరకు రెడీ మిక్స్ కంపెనీలు ఉన్నాయి. అయా కంపెనీల్లో ఎంతో వేస్టేజీ వస్తుంది. మీరు ఆయా కంపెనీల వారితో మాట్లాడి ఆ వేస్టేజీ తీసుకుని వచ్చి ఆయా గోతులు నింపినా రోడ్డు ప్రమాదాలను, వాహనాల మరమత్తులను తప్పించ వచ్చు. ఇప్పటికైనా మీరు ఈ సమస్యలపై స్పందించక పోతే మా భారతీయ జనతా పార్టీ తరపున మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనగా ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగింది. కావున ఈ సమస్యలపై దృష్టి సారించాలని, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాను కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అధ్యక్షుడు బిజెపి బొల్లారం మున్సిపల్ శాఖ

# బిజెపి సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో రైతు రచ్చబండ కార్యక్రమంపై సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 08



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్న ఆదేశాల మేరకు బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో రైతు రచ్చబండ సమీక్ష సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు రాజేష్ రావు థిస్ పాండే మాజీ శాసనసభ్యులు విజయ్ పాల్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు అనంతరావు కులకర్ణి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి మరియు అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్షులు రాష్ట్ర జిల్లా పదాధికారులు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించాలి మున్సిపల్ యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 08



పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో పిబిఆర్ ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమని బొల్లారం మున్సిపల్ యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో పివిఆర్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓ ల్యాబ్ ను ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత నాయకులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. పారిశ్రామిక వాడలోని పేద, మధ్యతరగతి, వలస కార్మిక కుటుంబాలకు చెందిన ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడిన కార్పొరేట్ వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వహకులు శ్రీకాంత్ రెడ్డి కృష్ణకాంత్ రెడ్డి విద్యాకాంత్ రెడ్డి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# పల్లెర్ల గ్రామ నివాసి గుర్రం మల్లేష్ కి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ ప్రధానం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)




ఆత్మకూరు మండల పరిధిలో పల్లెర్ల గ్రామంలోగ్రామీణ వైద్యునిగా నిత్యం ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ మరియు తన కలం బలంతో వార్త కథనాలు రాస్తూ ప్రజలను , యువతను చైతన్య పరుస్తున్న ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక విలేకరి గుర్రం మల్లేష్ కి ఉత్తమ జర్నలిస్ట్ గా అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు . వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం మల్లేష్ కి ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న , ఎస్ జే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామ శ్రీధర్ , సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని త్యాగరాయ కళ భవనం చిక్కడ పల్లిలో వేదిక మీద ఆసీనులైన అథిరథ మహారథుల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్నారు . ఈ సందర్భంగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత గుర్రం మల్లేష్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డ్ ప్రదానం చేసిన ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న , ఎస్ జే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామ శ్రీధర్ , పంజాల వెంకట్ గౌడ్ , మహిళా అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి , బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న , హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ , తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ , ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య , ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా గార్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ అవార్డ్ రావడం వలన నాకు బాధ్యత మరింత పెరిగిందని అవార్డ్ ప్రదానం చేసిన వారికి జీవిత కాలం రుణపడి ఉంటానని అన్నారు . సామాన్యుడికి అండగా ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు నిరంతరం పనిచేస్తుంది అని సామాన్యుడి కష్టాలను మరియు వారికి జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న తరుణంలో వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి ఈ అవార్డ్ ప్రధానం చేశారని తెలిపారు . ఈ అవార్డుని నేను పని చేస్తున్న ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక యాజమాన్యానికి , సంస్థలో పనిచేస్తున్న పాత్రికేయ బృందానికి , సిబ్బందికి అంకితం చేస్తున్న అని అన్నారు . ఈ అవార్డ్ వచ్చిన శుభ సందర్భంగా గుర్రం మల్లేష్ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా , టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , టీ జే యూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి , టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ జిల్లా నాయకులు దేవిరెడ్డి సత్తిరెడ్డి , మసనం సిద్దయ్య , వెంకటేష్ చారి , గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ , టీ జే యూ ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , మాతంగి శివ , నోముల మల్లేష్ గౌడ్ , నోముల క్రాంతి గౌడ్ తదితరులు ఉన్నారు .

# ఆర్ ఆర్ డిజైనర్స్ ఆఫీస్ ను ప్రారంభించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నీలం మధు ముదిరాజ్.

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 08



పటాన్చెరు మండలం ముత్తంగి ఎక్స్ రోడ్ లో వికారాబాద్ నియోజికవర్గానికి చెందిన సురేష్ నాయక్ నూతన ఆర్ ఆర్ డిజైనర్స్, ఆర్కిటెక్ట్స్, ఇంజనీర్స్ ఆఫీస్ ను ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్

# కేఎల్ఆర్ గారి లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య ప్రాముఖ్యతపై ప్రత్యేక శిక్షణ ప్రోగ్రామ్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 8 చిక్కిరి శ్రీకాంత్



కందుకూరు కేజీబీవీ స్కూల్లో కేఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా “అసలు ఎందుకు చదువుకోవాలి మరియు తల్లిదండ్రుల విలువలు?” అనే ప్రోగ్రామ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత మరియు జీవితంలో విజయం సాధించడానికి విద్య ఎంత అవసరమో ,విద్యార్థులకు చదువుతో విభిన్న రంగాలలో ఎంతటి అవకాశాలు ఉన్నాయో వివరిస్తూ, కెరీర్ ని ఎలా ప్లాన్ చేసుకోవాలో తెలియజేశారు. కేఎల్ఆర్ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా విద్యా రంగంలో సేవలందిస్తూ, అనేక ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తుంది. ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్ కల్పించాలనే లక్ష్యంతో, చదువుకు ప్రాధాన్యతను తెలియజేయడం జరుగుతుందని తెలియజేశారు కేఎల్ఆర్ లీడ్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు విద్యార్థులకు చదువుతో వచ్చే అవకాశాలు, భవిష్యత్తులో చదువుతో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రేరణాత్మకంగా వివరించారు.

తల్లిదండ్రుల గొప్పదనం

తల్లిదండ్రులు మన జీవితంలో మనకు దారి చూపే సదా వెలుగులు. ప్రేమ, తోడ్పాటు, మద్దతు ఎప్పటికీ మర్చిపోలేనివి. వారి పాత్ర మన జీవితాన్ని నిర్మాణాత్మకంగా మార్చడానికి ఎంతగానో సహాయపడుతుంది. తల్లిదండ్రులు ఎంత ప్రాముఖ్యమైనవారో, వారి గొప్పదనం తల్లిదండ్రుల ప్రేమ నిరుపమానం. ప్రేమ నిస్వార్థం, స్వచ్ఛం. మనకు జీవితంలో ఏదైనా ఇబ్బంది ఉన్నప్పుడు కడుపులోనుంచి పుట్టే బాధను అనుభవిస్తారు. చిన్నప్పుడు మనం పడిన ప్రతీ అడ్డంకిని అధిగమించేలా ప్రోత్సహిస్తారు. మన విజయాలను చూసి మురిసిపోతారు, మన నెమ్మదినకైనా మన కోసం నిలబడుతారుతల్లిదండ్రులు మనకు జీవన సత్యాలు నేర్పుతారు. నిజాయతీ, కృషి, వినయం వంటి విలువలను వారు మనకు సొంతంగా మలచి ఇస్తారు. మంచి చెడు తేడాను వారు మనకు చెబుతారు. నైతికతను నేర్పుతూ, మనలను ఒక సమర్థవంతమైన పౌరుడిగా తీర్చిదిద్దే బాధ్యత వారిది.తల్లిదండ్రులు మనకు మంచి విద్యను అందించడంలో, ఆర్థికంగా మాకు సహాయం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. వారి కష్టాలు, పొదుపులు మన సమృద్ధి కోసం ఉంచుతారు. మనకు అవసరమైన వసతులను సమకూర్చడానికి ఎన్నో కష్టాలు పడతారు.తల్లిదండ్రులు మన ఆరోగ్యం, భద్రత కోసం ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. చిన్నతనం నుండి పెద్దవారివరకు మనం సుఖంగా, ఆరోగ్యంగా ఉండేందుకు నిస్వార్థంగా కృషి చేస్తారు. తల్లిదండ్రుల గొప్పదనం మాటల్లో చెప్పలేనిది. ప్రేమ, మార్గదర్శకత, ప్రోత్సాహం, సంరక్షణ ద్వారా మన జీవితాన్ని సమృద్ధిగా, సంతోషంగా మార్చడానికి వారు ఎల్లప్పుడూ మనకు తోడుగా ఉంటారు.తల్లిదండ్రుల పట్ల గౌరవం, కృతజ్ఞత ఉండటం మన బాధ్యత. వారి ప్రేమకు ప్రతిస్పందనగా మనం విజయవంతమైన జీవితాన్ని నిర్మించడమే కిచ్చే గొప్ప గౌరవం అని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలియజేశారుఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగియడం ద్వారా విద్యార్థులు చదువు మీద మరింత ఆసక్తి కనబరుస్తారని, భవిష్యత్తులో విజేతలుగా ఎదగాలని ఆశిస్తున్నా

విద్యార్థుల ప్రశ్నలు, సమాధానాలు:

విద్యార్థులు తమకు కలిగిన సందేహాలు, ఆశయాలను వ్యక్తపరిచారు. ప్రతినిధులు వాటికి సమాధానమిస్తూ, విద్యార్థులలో విశ్వాసం కలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు స్థానిక నాయకులు హాజరై, విద్యార్థులను ప్రోత్సహించారు.

# రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ శిక్షణ తరగతులు



రాష్ట్ర పంచాయతీరాజ్ సంఘటన చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నాగర్ కర్నూల్ జిల్లాలోని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ద్వారా నాగర్ కర్నూల్ లోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు యువకులకు ఆర్.జి.పి.ఆర్.ఎస్ ద్వారా ఈ నెల 16,17వ తేదీలో రెండు రోజుల శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు మన్ననూర్ నిర్వహించనున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ సంఘటన చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర అన్నారు. గురువారం ఆయన మన్ననూర్ వనమాలికలో విలేకరుల సమావేశంలో వివరించారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్ట్యా స్థానిక సంస్థల యొక్క ఉపయోగాలు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్న వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ సదుద్దేశంతోనే చట్టాల పైన అవగాహన కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆల్ ఇండియా చైర్మన్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ వారి పర్యవేక్షణలో రెండు రోజుల శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, డిసిసి అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అదే విధంగా జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. ఈ శిక్షణ తరగతులను నెహ్రూ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ న్యూఢిల్లీ వారు బోధించుటకు వస్తారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్జీపిఆర్ఎస్ అధ్యక్షులు వి.చత్రు నాయక్,ఆర్.జి.పి.ఆర్.ఎస్ మండల నాయకులు విజయ్ కుమార్,ధనుస్సు, పవన్,కృష్ణ నాయక్,శివ,జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్.....
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోకేనేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని పేదలకు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణాలకు 10 లక్షల రూపాయలు ఆసరా పెన్షన్లు రేషన్ కార్డులు తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ అధికారులకు వస్తే ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన ఫలితంగా ప్రజల విశ్వసించి కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకొచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలకు తగిన కార్యచరణ ప్రకటించలేదని అన్నారు ముఖ్యంగా ఇచ్చిన అన్నీ హామేలతోపాటు గ్యారంటీలను అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఋణ మాఫీని ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని తప్పులు పడిన వేలాది మంది రైతుల పేర్లను సరిచేసి వారికి బేషరతుగా రుణమాఫీ చేయాలన్నారు. పొడుసాగు దారులందరికి పట్టాలను, సాగు హక్కులను కల్పిస్తామని అన్నారు తప్ప కార్యచరణ లేదన్నారు ధరణి సమస్యలను ఎప్పటిలోగా పరిశీలిస్తారు నిర్దిష్టమైన హామీ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12 వేల రూపాయలు జీవన బృతిని వెంటనే అమలు చేయాలి డిమాండ్ చేశారు లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు అనంతరం ప్రజా సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర మధుసూదన్ నాయక్ అందజేశారు. అనంతరం కలెక్టరేట్ నుంచి ర్యాలీ వెంకటపాలెం సెంటర్ వరకు చేరుకొని అక్కడ ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు సివైపుల్లయ్య జి రామయ్య కే అర్జున్ రావు ఆవుల అశోక్ బందెల వెంకన్న కమ్మ కోమటి నాగేశ్వరరావు కొల్లేటి నాగేశ్వరరావు మలీదు నాగేశ్వరరావు కే వెంకన్న సిహెచ్ శిరోమణి మంగతాయి లలిత లాల్మియా కే శ్రీను శోభ లాజర్ ఆజాద్ శరత్ రాందాస్ రాకేష్ ప్రేమ్ సింగ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డిని కలిసిన నిజాం కాలేజ్ విద్యార్థులు.

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 8 చిక్కిరి శ్రీకాంత్



గత ప్రభుత్వం నిజాం కాలేజ్ విద్యార్థినిల కోసం, యూజీ అమ్మాయిలకు మరియు పీజీ అమ్మాయిలకి వేరువేరుగా హాస్టల్ భవనాలు కట్టించినప్పటికీ ప్రస్తుతమున్న యూజీ భవనంలో పీజీ అమ్మాయిలకు 50%, యూజీ అమ్మాయిలకు 50% కేటాయించడాన్ని నిరసిస్తూ గత 6 ధర్నా చేస్తున్న అమ్మాయిలు మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి గతంలో మీరిచ్చిన ఆదేశాలకు అనుగుణంగా 100% యూజీ విద్యార్థినులకు కేటాయించేలా చూడాలని కోరారు. అమ్మాయిల చీకట్లో కూడా చేసిన ధర్నా పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, గతంలో ఉన్నటువంటి కేటాయింపుల మాదిరిగానే 100% యూజీ విద్యార్థినిలకు కేటాయించి అమ్మాయిలకు న్యాయం చేయాల్సిందిగా నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్ వీఆర్వోఎఫ్ భీమా నాయక్ కు సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పారిజాత నర్సింహారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 08 చిక్కిరి.శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 9వ డివిజన్ లో వైకుంఠపురం కాలనిలో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. అనంతరం వైకుంఠపురం కాలనిలో కాలనీ కమిటీ సభ్యులందరు కలిసి అభివృద్ధి కోసం నిధులు సమకూర్చుకొని సిసి రోడ్ల నిర్మాణం చేసుకున్నందుకు గాను కమిటీ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, ట్రెసరరీ సురేందర్ లను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, కాలనీ వాసులు, మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కమిటీ
ప్రజాగొంతుక ఆగస్టు 8 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



వంతెన నిర్మాణ పనులు త్వరగా తిన పూర్తి చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆందోళన ములకలపల్లిమండల పరిధిలోని కమలాపురం పెద్దయ్య చెరువు అలుగువాగు పై వంతెన నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు నకిరకంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ. వంతెన నిర్మాణం చేపట్టే రెండేళ్ళు గడుస్తున్నా నేటికీ పనులు పూర్తి కాలేదని,గుత్తేదారు నిర్లక్ష్యం,ఆర్ అండ్ బీ అధికారుల అలసత్వం వల్ల వర్షాకాలం సీజన్ మొదలైనప్పటి నుండి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గతం ఈ వాగుపై లో లెవెల్ వంతెన ఉండేదని చెరువు నిండి వాగు పొంగినప్పుడు చప్ట పై వరద పారేదని,వరద ఉధృతి తగ్గాక సారిగా రాకపోకలు సాగించే వారమన్నారు. ఇప్పుడు వంతెన నిర్మాణ పనులు మొదలు పెట్టిన తరువాత అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని,తాత్కాలిక అప్రోచ్ తూతూ మంత్రంగా చేసిన గుత్తేదారు రెండు ఏండ్లుగా ఎక్కడి పనులు అక్కడే వదేలేచేసారని విమర్శించారు. తాత్కాలిక అప్రోచ్ కొద్దిపాటి వర్షానికి సైతం కొట్టుకుపోతుండటంతో రోజులు తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. ఆర్అండ్ బీ అధికారుల తిరిగి కూడా చుడటంలేదని విమర్శించారు. తాత్కాలిక రాహదారారిని పకడ్బందీగా ఏర్పాటు చేసి వంతెన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల నాయకులు సవళ్ళ శివ,బండారు నరేందర్,సిపిఎం నాయకులు కుంజా రామ్మూర్తి, గొగ్గేల ఆదినారాయణ తదితరులు పాల్లోన్నారు.

# స్వచ్ఛదనం.... పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న పారిజాత నర్సింహారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 8 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 22వ డివిజన్ లో సాయి ప్రభు, శివనారాయణ పురం కాలనిలో సిసి రోడ్ల పనులను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. అనంతరం స్వచ్చదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జేసిబి తో చెత్త తొలగించే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, నాయకులు లిక్కి కృష్ణా రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, కాలనీ వాసులు, మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ అమలు చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఎలాంటి షరతులు లేకుండా రైతుల రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండలంలోని పల్లెర్ల గ్రామంలో జరిగిన రైతు సంఘం మండల ముఖ్యుల సమావేశంలో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం నేటికీ 40 శాతం లోపు రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన షరుతులను ఎత్తేసి రుణమాఫీకి కావలసిన 31 వేల కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదలచేయాలని అన్నారు. రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్లు, రీ షెడ్యూల్ లాంటి నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు సంవత్సరానికి 15వేల రూపాయలు రైతు భరోసా కింద వేస్తానని చెప్పినట్లుగా వెంటనే వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక రబీ సీజన్లో వేయాల్సిన రైతు భరోసా డబ్బులను వేయలేదన్నారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్ కూడా ప్రారంభమై మధ్యలోకి వచ్చిందన్నారు. ఈ రెండు సీజన్ల డబ్బులను రైతుల ఖాతాల్లో త్వరితగతిన జమ చేయాలని అన్నారు. ఇట్టి సమావేశానికి నాయిని కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా వృత్తిదారుల మండల కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల నాయకులు నాయిని రాంరెడ్డి, నాయిని యాదిరెడ్డి, గున బోయిన స్వామి, జినుకల బిక్షం, ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛదనం - పచ్చదనం' లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ ..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాద్యతగా తీసుకొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి, జీడిమెట్ల డివిజన్, బీరప్ప నగర్ కాలనిలో డిప్యూటీ కమిషనర్ నర్సింహా ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని బీరప్ప నగర్ కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని పచ్చదనాన్ని కాపాడాలని అన్నారు. కాలనీల్లో దోమల సమస్య లేకుండా చూడాలని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహా హెల్త్ ఆఫీసర్ డా. భార్గవ్ నారాయణ, కుత్బుల్లాపూర్ %నూ%-బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ , బీరప్ప నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియషన్ అధ్యక్షులు క్రిష్ణా రెడ్డి , తిరుపతి, సంతోష్, వెంకటేష్, శ్రీనివాస్ రాజు, మంగయ్య, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కొరివి కృష్ణ స్వామి సేవాసమితి ఇంచార్జ్ జినుకల కృష్ణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మండల్ ఇంచార్జ్ 7:20 pm

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల్ దండు మల్కాపురం గ్రామానికి చెందిన జినుకల కృష్ణ ముదిరాజ్ ను కొరివి కృష్ణ స్వామి సేవాసమితి చౌటుప్పల్ మండల ఇన్చార్జ్ గా మరియు మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు గా నియమించడం జరిగింది. జినుకల కృష్ణ పోయిన అసెంబ్లీ ఎన్నికలలో మునుగోడు నీయోజకవర్గం నుండి ముదిరాజుల పక్షణా టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్ది గా పోటీచేయడం జరిగినది. సామాజిక చైతన్యం, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించిన తెలంగాణ వాది. ఆయన మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన కొరివి కృష్ణ స్వామి సేవాసమితి వైస్ ప్రెసిడెంట్ ముదిరాజుల ముద్దు బిడ్డ శ్రీ తోడేటి సత్యం ముదిరాజ్ అన్న కు నాయొక్క ప్రత్యేక ధన్యవాదములు అని తెలిపారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమములో పాల్గొన్న నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నాగార్జునసాగర్ నియోజకవర్గం// నల్గొండ జిల్లా//




నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో జరిగే కార్యక్రమాలను పరిశీలించడానికి చేసిన నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ టి పూర్ణచంద్ర హాలియా మున్సిపాలిటీలోని మహాత్మ జ్యోతిబా పూలే స్కూల్ నందు పాల్గొని విద్యార్థినీలకు డెంగ్యూ మలేరియా వ్యాధుల నివారణ మరియు వీధి కుక్కల బెడద పై అవగాహన కల్పించారు . అదేవిధంగా వ్యక్తి గత శుభ్రత ఉంటే 90% వ్యాధులను అరికట్టవచ్చునని పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం డి మున్వర్అలి, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, టీఎంసీజీ. వసంత్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు ఆఫీసర్ బి అనుష,అంగన్వాడీ టీచర్, ఆర్పీలు లు , ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి , షాది ముభారక్ పథకం.... ప్రతి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం

ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో గురువారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 341 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటిలోని ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాకూడదని మెట్టినింట గౌరవాన్ని పొందాలనే ఆలోచనతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో నా భూతో... నా భవిష్యత్.... అనే విధంగా ప్రవేశపెట్టిన పథకం కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాలని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అబ్దుల్ రహమాన్ ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ రావు, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, ఆర్.ఐ లు రజనీకాంత్, రేణుక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బీజేపి సర్కార్ దళితుల బడ్జెట్ ను సమీక్షించాలి

జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి
ప్రైవేట్ రంగం ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలి
కెవిపిఎస్, డిహెచ్పిఎస్, డిబిఆర్, ఎఐఎడబ్ల్యూయు, బికెఎంయు అనుబంధ సంఘాల డిమాండ్
వరంగల్, ఆగస్టు 08 (ప్రజా గొంతుక):



వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు జంక్షన్ వద్ద కెవిపిఎస్, డిహెచ్పిఎస్, డిబిఆర్, ఎఐఎడబ్ల్యూయు, బికెఎంయు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా వివిధ ప్రజా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్లను సవరించి ఎస్సీ, ఎస్టీల జనాభా దామాషా ప్రకారం దళిత, గిరిజనులకు బడ్జెట్ పెంచాలని, సామాజిక న్యాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులే నిదర్శనం అని కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి ఎస్సీ, ఎస్టీ ల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ ను పెంచాలని డిమాండ్ చేస్తూ.. గురువారం పెట్రోల్ పంపు వద్ద కెవిపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, డిహెచ్పిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రవి, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, డిహెచ్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘీ ఏలేందర్, కెవిపిఎస్ ఉసిల్ల కుమార్ ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ మాట్లాడుతూ.. దేశంలో 20 శాతం ఉన్న దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించలేదు కోతల నిధులతో సంపూర్ణ సామాజిక న్యాయం సాధిస్తామని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో సెలవిచ్చారన్నారు. డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 18 శాతం ఎస్సీ జనాభా ఉందని ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచి బడ్జెట్ కేటాయింపులు మాత్రం 16 శాతం జనాభా ప్రతిపాదికనే కెటాయించి కేంద్ర ప్రభుత్వం బాటలో రాష్ట్ర ప్రభుత్వం నడిచిందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్లో హేచ్ పి ఎస్ గిరిజనుల బడ్జెట్ అంకెల గారడిగి మారిందన్నారు. గత సంవత్సరం సవరించిన బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించి ఈ ఆర్థిక సంవత్సరం కేవలం 539 కోట్లు స్వల్పంగా పెంచి 13000 కోట్లు కేటాయించారన్నారు. డిబిఎఫ్ రాష్ట్ర ఉప అధ్యక్షుడు సుంచు రాజేందర్ మాట్లాడుతూ.. కేంద్రంలో మొత్తం బడ్జెట్ 48.20లక్షల బడ్జెట్లో ఎస్సీ సబ్ ప్లాన్ కు ఎస్సీల జనాభా 20 శాతం దామాషా ప్రకారం కేటాయించకుండా, కేవలం 16 శాతం 165492.72 లక్షల కోట్లు కేటాయించి కేంద్ర ప్రభుత్వం దళితులకు అన్యాయం చెసిందన్నారు. రాష్ట్ర బడ్జెట్ ను పరిశీలిస్తే ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధికి 1803 కోట్ల నిధులకు కోత కొసి కేవలం 50,180,13 కోట్లు కేటాయించిందన్నారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి కి గత ప్రభుత్వం 36750 కోట్లు కేటాయించి కేవలం 14649 కోట్ల నిధులను మాత్రమే ఖర్చు చేసిందన్నారు. 2024-25 బడ్జెట్ లో ఎస్సీ అభివృద్ధి నిధికి 33,124.04 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 2,91,159 కోట్లు కాగా పెరిగిన దళితుల జనాభా 18 శాతం దామాషా ప్రకారం 52,409 కోట్లను కేటాయించకుండా కేవలం 33,124 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు.డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు సంఘీ ఏలేందర్, ఉసిల్ల కుమార్ లు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి 7,740 కోట్లు మాత్రమే కేటాయించి, నియోజకవర్గానికి 3500, రాష్ట్రంలో 4.50 లక్షల ఇండ్లను నిర్మించనున్నదని, పేదల ఇంటికి 5 లక్షలు, ఎస్సీ, ఎస్టీ లకు ఆరు లక్షల సహాయం ప్రకటించింది. కాని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి పది లక్షలు చెల్లిస్తేనే పేదల స్వంత ఇంటి కళ నేరవెరనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బికెఎంయు వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కపెల్లి కుమార్ మరియు డిహెచ్పిఎస్ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి రాచర్ల రాజేందర్ మరియు డిహెచ్పిఎస్ నాయకులు మంద నవీన్, నర్సింగ్, కిరణ్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆవుల ఉదయ్, మందకృష్ణ, దరిపెల్లి కుమార్, బస్కే శ్రీనివాస్, ఇమ్మడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల స్వచ్ఛధనం - పచ్ఛధనం కార్యక్రమంలో కోలన్ హన్మంత్ రెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా కమిషనర్ నర్సింలు ,ఏ ఎమ్ ఓ హెచ్ భార్గవ్, ప్రజాప్రతినిధులతో కలిసి 132 డివిజన్ జీడిమెట్ల విలేజ్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని,మొక్కలు నాటడం వల్ల సమాజానికి చాలా ఉపయోగమని, విద్యార్థులు విధిగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల మన పరిసరాలు పచ్చధనంతో నిండి ఉంటాయని అదే విధంగా మన పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని మన చుట్టు ప్రక్కన పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని స్వచ్ఛ ధనంతో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్ముని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, కమ్మరి సంతోష్ కుమార్, మధుసూదన్ రెడ్డి, బాలప్ప, రంగయ్య, పెంటయ్య, పుల్లం రాజు, నర్సింగ్ రావు, బీజే కిరణ్, లక్ష్మి, పద్మాలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

కల్లూరి మల్లేశం సిఐటియుజిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలోగ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, కనీస వేతనం జిఓ నంబర్ 60 ప్రకారం 18 వేలు ఇవ్వాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ,గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఒక్క రోజు సమ్మె పిలుపులో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో ఎంపీడీవోకార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తాతల కాలం నుండి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నప్పటికీ నేటికి ప్రభుత్వ ఉద్యోగులుగా గ్రామ పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గా రెగ్యులర్ చేయలేదని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం సమస్యల పరిష్కారం కోసం 34 రోజులు చేసిన సమ్మె చేసిన సందర్భగా , ఎన్నికల మేనిపొస్టెలో సైతం రేవంత్ రెడ్డి గ్రామపంఛాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ,ఇచ్చిన వాగ్దానాలని అమలు చేయాలని ,సమ్మె కాలపు వేతనం నేటికి ఇవ్వలేదని సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని , విధినిర్వహణలో చనిపోయిన కార్మికుని కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమానికి సిపియం మండల కార్యదర్శి వేముల భిక్షం , సిపిఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు ప్రజాసంఘాల నాయకులు మద్దత్తుతెలియజేసి మాట్లాడారు. ఈ కార్యక్రంలో గ్రామ పంచాయితీ యూనియన్ మండల అధ్యక్ష ,కార్యదర్శులు కూరెళ్ళ కిష్టయ్య , ఇంద్రపెల్లి జ్ఞానేశ్వర్ , మండల గౌరవాధ్యక్షులు నోముల స్వామి , ఉపాధ్యక్షులు శ్రీను ,కోశాధికారి సుదగాని రమేష్ ,సహాయకార్యదర్శి కూరెళ్ళ సైదులు ,నాయకులు కవిత ,నర్సిరెడ్డి , తాల్లపల్లి నరసింహ ,చారి తదితరులు పాల్గొన్నారు..

# విచారణ పేరుతో వివస్త్రను చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలి

కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు -కోడి రెక్క రాధిక
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా //



నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు అనంతరం వర్కల లావణ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కోడి రెక్క రాధిక హాజరై మాట్లాడుతూ షాద్ నగర్ చెందిన దళిత మహిళ సునీతను దొంగతనం పేరుతో పోలీసు లు పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి నీవు దొంగతనం చేశావంటూ డ్యూటీలో ఉన్న పురుషులు అక్కడ ఉండి ఆమె చీర విప్పించి నిక్కరు తొడిగి మహిళ చూడకుండా సునీతను విచక్షణ రహితంగా తాను కూడా చెప్పుకోలేని చోట కొట్టడం చాలా సిగ్గుచేటు పోలీసులే ఈ విధంగా చేస్తే దేశం బాగుపడుతుందా దేశంలో పలు ప్రాంతాలలో కొంతమంది తాగుబోతులు తిరుగుబోతులు ఎంతోమంది మహిళలను బలాత్కారం చేసి హత్యలు చేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నరు అట్టి వారి నుండి కాపాడాలని పోలీసులను ఆశ్రయిస్తాము కానీ షాద్ నగర్ పోలీసులు అంతకంటే దుర్మార్గంగా ఒక మహిళను బట్టలు విప్పించి కొట్టడం సిగ్గుచేటు కాబట్టి తక్షణమే అక్కడున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని ఉద్యోగం నుండి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో కోడి రెక్క రమాదేవి బొల్లేదు పూజిత వనపట్ల అరుణ తదితరులు పాల్గొన్నారు

# అచ్చంపేటలోని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్





## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో హాస్టల్ లో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు గురువారం ఫుడ్ పాయిజన్ అయిన సంఘటన కలకలం రేపుతుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి పట్టణంలోని ఉప్పునుంతల రోడ్డు లింగోటం వద్ద ఉన్న ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల లో ఉంటూ చదువుకుంటున్న 20 మందికి పైగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో హుటాహుటిన అంబులెన్స్ ద్వారా అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి విద్యార్థులను తరలించి చికిత్స అందిస్తున్నారు. కూరగాయలు శుభ్రం చేయకపోవడమేనా..!ఆక్స్ఫర్డ్ ప్రైవేటు పాఠశాల లో హాస్టల్ వసతి కూడా ఉన్నది ఈ హాస్టల్ లో ఉండి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయం కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి ఈ క్రమంలోనే గురువారం విద్యార్థులకు మార్నింగ్ టిఫిన్ అందజేసిన దాంట్లో దోసకాయ పప్పు తో కూడిన కూర చపాతీలు విద్యార్థులకు అందజేశారు. అయితే కూరగాయలపై రసాయన ఎరువుల ప్రభావం ఉండటం వాటిని శుభ్రంగా కడగకపోవడం నాణ్యమైన కూరగాయలు వాడకపోవడం వలన విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలుస్తుంది ఈ క్రమంలో విద్యార్థులకు వాంతులు కలుగుతూ అస్వస్థతకు గురయ్యారు అస్వస్థత గురైన విద్యార్థులకు అచ్చంపేట ఏరియా ఆసుపత్రి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు ప్రస్తుతం అందరి ఆరోగ్యం నిలకడగా ఉన్నది ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. పర్యవేక్షణ లోపం..ఇటీవల ప్రభుత్వ ప్రైవేటు వసతి గృహాలలో ఫుడ్ పాయిజన్ అయిన సంఘటనలు జిల్లాలో చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల వసతి గృహాలపై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు. ఇప్పటివరకు ఎక్కడ కూడా ప్రైవేటు పాఠశాలల వసతి గృహాలలో ఉన్నత అధికారులు ఎక్కడ తనిఖీ చేసిన సందర్భాలు లేవని అందుకు అధికారుల లోపాలు కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఫుడ్ పాయిజన్ 30 మంది విద్యార్థులు అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతన్న విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ గౌరీ శంకర్ ఏరియా హాస్పిటల్ కి చేరుకొని విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వైద్యులతో వీడియో కాల్ లో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాలు ఇచ్చారు.

# కేరళ వరద బాధితులను ఆదుకుందాం

సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో
విరాళాల సేకరరణలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి
ట్రాన్స్పోర్ట్ అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ పాషా
వరంగల్, ఆగస్టు 08 (ప్రజా గొంతుక):



కేరళలో ప్రకృతి వరద బీభత్సం వల్ల నష్టపోయిన ప్రజలకు ఆర్థిక సాహాయం అందించాలని సిఐటియు కార్యకర్తలు మండి బజార్ లో ఇంటింటా షాప్ టు షాపు తిరిగి వరద బాధితులకు సహాయ నిధిని వసూలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ట్రాన్స్పోర్ట్ అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ పాషా లు మాట్లాడుతూ.. కేరళ వయనాడు గత 10 రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల మూలంగా కేరళ రాష్ట్రం ప్రకృతి వరద బీభత్సం వల్ల వ్యాపార వర్గాలు రోడ్లు భవనాలు నీట మునిగిన పరిస్థితి ఉంది. మానవ సంబంధాలు పూర్తిగా స్పందింపజేశాయి. వేలాదిమంది ప్రజలు నిరాశలయ్యారు. వందల మంది చనిపోయారు. నానా ఇబ్బందులకు గురి అయిన పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు. అందుకోసమే కేరళ రాష్ట్రాన్ని వరద బీభత్సానికి గురి అయిన ప్రజల్ని ఆదుకోవడం కోసం మీ వంతు సహాయం అందించాలని ప్రజలకు వ్యాపార వర్గాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అప్పాజీ వాణి, జుబేదా, యాకూబ్ పాషా, రాఘవరెడ్డి, ఉడుత మల్లేశం, మార్గం కిరణ్, మురళి, మెహబూబ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పత గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ..

ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఆగస్టు /8




కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జాటొ త్ మంగి లాల్ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో ఆఫీస్ ముందు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర, ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించినా కూడా పట్టించుకోకపోవడం వలన ఈరోజు కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ ఎంపీడీవో ఆఫీస్ వరకు డప్పు చప్పులతో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ఎంపీడీవో ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు కూర్చున్నారు. గత ప్రభుత్వం వివిధ శాఖలలో పనిచేసే వారందరికీ 30/ పర్సెంట్ పిఆర్సి అమలు చేసి గ్రామపంచాయతీ కార్మికులకు అమలు చేయలేదని ఆ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల వివక్ష చూపిందని అన్నారు. ఆనాడు తట్టి పర్సెంట్ పిఆర్సి అమలు చేసేది ఉంటే గ్రామపంచాయతీ కార్మికులకు ఎంతో కొంత మేలు జరిగేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో నైనా గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ,ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ .26000/వేల రూపాయలు ఇవ్వాలని 30% పి అర్ సి నీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని, ప్రతి నెల నెల వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, కారోబార్లకు, బిల్ కలెక్టర్లకు, పదోన్నతులు కల్పించాలని జీవో నెంబర్‌బీ60 ప్రకారం వేతనాలు చెల్లించాలి, కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి, దహన సంస్కారాలకు 30 వేలు ఆర్థిక సాయం ఇవ్వాలని రాష్ట్ర, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జిపి కార్మికులు బిర్రు కనక లక్ష్మి సింగారపు యాకమ్మ మరియమ్మ జ్యోతి భోజ్య సౌందర్య కవిత సంజీవ టేకుల శ్రీను కృష్ణమూర్తి గంధసరి వెంకటేశ్వర్లు నరసింగం బాన్ కొమ్ము భాస్కర్ రమేష్ వల్లందాస్ అనిల్ కే వెంకటయ్య జి నాగన్న బిర్రు లక్ష్మణ్ జి అలివేల జి సూరమ్మ లింగాడపు యాకయ్య సుంచు శ్రావణ్ పందులు అనిల్ ఏం లావణ్య పి సుగుణ కే కట్ట య్య ఈ ప్రభాకర్ ఏ సందీప్ ఎం పవన్ సిహెచ్ పద్మ కె రామ్మోహన్ వి సాయి చందర్ కె లింగమ్మ పి సంగీత కే ప్రమోద్ కె వెంకన్న ఎస్ విజయ్ ఏసు యశోద శారద సిహెచ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కత్తులతో బెదిరించిన. వ్యక్తిపై కేసు నమోదు రిమాండ్

వలిగొండ ఆగస్టు 8 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రానికి చెందిన ధ్యాన బోయిన నగేష్ అను వ్యక్తి కొబ్బరికాయలు కోసే కత్తిని చేతిలో పట్టుకొని కాలనీలోని రోడ్ల వెంబడి అరుపులు పెడుతూ బిగ్గరగా అరుస్తూ ఉండడంతో అక్కడే ఉన్న బత్తిని అయోధ్య ఎందుకు అరుస్తున్నావు కత్తులు పట్టుకొని అని అడగడంతో నీకెందుకుచంపేస్తాను అంటూ బెదిరించి వెంటపడడంతో అయోధ్య అక్కడి నుండి పారిపోయాడు అయోధ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ వారు రిమాండ్.కు తరలించారని వలిగొండ ఎస్సై డి మహేందర్ తెలిపారు

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య శాఖ అధికారి



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )ఆగస్టు 8 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (పాల్వంచ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం ఆగస్టు ఐదో తారీకు నుండి ఆగస్టు 9 తారీకు వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గురువారం నాలుగవ రోజు స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. ఎల్. భాస్కర్ జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి. ఈ సందర్భంగా డా. స్పందన పి.ఓ) మాధవి మున్సిపల్ అధికారులతో కలిసి పాల్వంచ మున్సిపాలిటీలో అయ్యప్ప నగర్ గ్రామంలో ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. కీటక వ్యాదులకు దూరంగా ఉండాలంటే శు భ్రత పరిశుభ్రత పాటించాలని. మురికి నీరు ఉన్న స్థానంలో గంబుసియా పీకు చేపలు ఆయిల్ బాల్స్ వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఆరోగ్య సమితులు ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు అందిస్తున్న సేవలు మందుల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది . నిరు నిల్వ ఉన్న కాడ ఆయిల్ బాల్స్ పెట్టడం, నీటి అవుట్లెట్ అందించడం తదితర కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, గుడిపాడు మెడికల్ ఆఫీసర్ డా. ప్రతాప్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ గా సాయికుమార్


యాదాద్రి భువనగిరి ఆగస్టు 8 ప్రజా గొంతుక ప్రతినిధి



ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ గా సాయికుమార్ ను ఎన్నుకున్నట్లు ధర్మ స్టూడెంట్స్ యూనియర్ రాష్ట్ర కన్వీనర్ కార్తీక్ తెలిపారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. డి.ఎస్.యు జిల్లా కోకన్వీనర్లుగా వెలువర్తి రాంబాబు, పిట్ట నవీన్, బర్ల దిలీప్, ట్రెజరర్ భాను, సభ్యులుగా పల్లెర్ల నవీన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం అందుబాటులో ఉంటూ ధర్మ స్టూడెంట్స్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎప్పటికప్పుడు ప్రశ్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్.యు రాష్ట్ర కోకన్వీనర్ తలారి లింగయ్య, ప్రసాద్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నరేందర్ మహారాజ్, జిల్లా నాయకులు శ్రీకాంత్ మహారాజ్, నరేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం కాలుష్యంను కాపాడే సినిమా సింబా

నేడు మీ ముందుకు రాబోతుంది నిర్మాత దాసరి రాజేందర్ రెడ్డి






ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్) పర్యావరణ కాలుష్యం వలన ఎంతటి అనర్ధాలు జరుగుతున్నాయో మనం ప్రతిరోజూ చూస్తూనే ఉన్నాము .. పర్యావరణాన్ని మనం ఎలా పాడు చేస్తున్నామో.. దాని వలన ఎలాంటి పర్యవసనాలను ఎదుర్కొంటున్నామో కూడా చూస్తున్నాము ..ఈ నేపథ్యంలోనే పర్యావరణ ఆవశ్యకతని తెలిపేలా .. సమాజ హితంలో మేము సైతం అంటూ పెద్దపల్లి జిల్లా .. ఓదెల గ్రామవాసి దర్శకుడు సంపత్ నంది , జీలకుంట గ్రామస్తుడు నిర్మాతగా దాసరి రాజేందర్ రెడ్డి సంయుక్తంగా . నిర్మించిన చిత్రం సమాజానికి తమవంతు సేవ చేయాలనే మహోన్నత ఆశయంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు . అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించగా .. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. నిర్మాత దాసరి రాజేందర్ మాట్లాడుతూ మొక్కలు నాటాలనే మంచి సందేశం ఈ చిత్రం ద్వారా అందిస్తున్నారు ..మొక్కలు మనతోనే ఉంటాయి.. మనతో పాటు పెరుగుతాయి.. మన తరువాత కూడా ఉంటాయి అనే గొప్ప సందేశాన్ని అందిస్తున్నారు చిత్రంలో జగపతిబాబు అనసూయ భరద్వాజ్ పకృతి కస్తూరి భానుచందర్ తదితరులు నటించారు మర్డర్ మిస్టరీని జోడించి సస్పెన్షన్ దిల్లర్గా ఈరోజు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది

## క్రిస్టియన్ పేత్ చర్చి, జాయిస్ మేరీ మినిస్ట్రీ బేతేల్ న్యూ లైఫ్ చర్చ్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం



ప్రజా గొంతుక/మర్రి గూడ: మండలంలోని కుధభాక్ష్ పల్లి గ్రామంలో వృద్ధులకు , వికలాంగులకు,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి బెతెల్ న్యూ లైఫ్ చర్చ్ వారి ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు బి కృపాదనం,రేవరెండ్ కిరణ్ జయరాజ్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గం లో ప్రజలు రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చితికి పోతూ వారి ఆరోగ్యాలను కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి ఉచిత వైద్య శిబిరం ఎంతో సహకారంగా తోడ్పాటుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉంటుందని, ప్రజలు ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే అశ్రద్ధ చేయకుండా తక్షణమే ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా చూపించుకొని వారి కుటుంబాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలు వారి వారి ఆరోగ్య సమస్యల కు సంబంధించిన మందులు మరియు దృష్టిలోపం ఉన్నవారికి కళ్ళజోడు వారి అనారోగ్య సమస్యలకు సంబంధించిన వైద్యం అందించి వారికి అవసరమైన మందులు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కిల్ల యాదగిరి, బూడిద జాన్సన్, సిరిపంగి శ్రీనివాస్, ఇస్కిల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవాజ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులు



/మహ్మద్ పాషా భాయ్ అవాజ్ స్టేట్ కమీటి సభ్యుడు ఆహ్వాన సంఘం. ఎం ఎ ఇక్బాల్ జిల్లా అధ్యక్షుడు ఆహ్వాన సంఘం
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని బంగారిగడ్డ లో ఆగస్టు 10, 11న భువనగిరిలో నిర్వహించే విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం మాట్లాడుతూ శిక్షణ తరగతులలో మొదటి రోజు ముస్లిం స్వాతంత్ర సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ఉంటుందని భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ముస్లిం అమరవీరుల ఫోటోలు ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించబడతాయని భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈ ఎగ్జిబిషన్ను ప్రారంభిస్తారని అన్నారు అనంతరం భారత రాజ్యాంగ హక్కులు- లౌకికవాదం- ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సదస్సులో మాడభూషి శ్రీధర్ ఆర్టిఐ మాజీ జాతీయ కమిషనర్ ప్రముఖ న్యాయాన్నిపుణులు డా,,మహమ్మద్ రియాజ్ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ప్రొఫెసర్ మొహమ్మద్ అన్సారీ లో ప్రసంగిస్తారని అన్నారు దేశం ప్రజలు ప్రజలు కుల మత ప్రాంత భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భారత రాజ్యాంగ హక్కులు దేశంలోని ప్రజలందరికీ సమానంగా దక్కాలని లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయవలసిందిగా కోరుతూ కరపత్రాలను మరియు చౌటుప్పల్ మండల్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ గౌస్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరం నాయకుడు చౌటుప్పల్ లో మహమ్మద్ ఖమురుద్దీన్ ఖాజీ ఎండి లతీఫ్ ఎండి నసీర్ ఎండి ఆఫ్రోజ్ ఎండి హమీద్ ఎండి షరీఫ్ ఎండి జమీర్ ఎండి జానీ ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూర్ మండల పరిధిలో పుల్లాయిగూడెం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం 4వ రోజు పచ్చదనం -స్వచ్ఛదనం కార్యక్రమంపై ప్రజలకు సంపూర్ణ అవగాహనా ఉండాలానీ అలాగే పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించుకోవాలని త్రాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు గ్రామంలో ర్యాలీ ద్వారా ప్రజలలో అవగాహన కలిపించారు నీటి నీల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లించాడం చేసారు అదేవిధంగా గ్రామంలో సీజనల్ వ్యాధుల గురించి ఆశ వర్కర్ అవగాహన కల్పించడం జరిగింది గ్రామంలో పర్యటించి తమ ఇంటిచుట్టు పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలనీ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెల్మినేటి శ్రీనివాస్, ,ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్. ధనమ్మ , విబీకే సునీత, ఆశాకార్యకర్త బెజ్జంకి రేణుక, అంగన్వాడి టీచర్ బి .అలివేలు గ్రామస్తులు తదితరులు పాలొన్నారు.

## రామకోటి రామరాజును ఆహ్వానించిన అంజయ్య స్వామి

ఈ నెల 9వ తేదీన జరిగే లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం యాదగిరిగుట్ట మండలం కైలాసపురం (కాచారం)లో ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగే కల్యాణ ఆహ్వాన పత్రాన్ని ఆలయ నిర్వాహకులు ఆధ్యాత్మిక వెత్త వంగపల్లి అంజయ్య స్వామి గురువారం గజ్వేల్ వచ్చి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య ఆధ్యాత్మిక కార్యక్రమాలు అమోగమన్నారు. భవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు.



## వనమహోత్సవ పనులను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ రాజారాం ఎంపీడీవో రాములు నాయక్



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూర్ మండల కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ రాజారాం ఎంపీడీవో రాములు నాయక్ పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ పనులను పరిశీలించి ఫిట్టింగ్ ప్లాంటింగ్ పనులను తొందరగా కంప్లీట్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ బొడిగ రమేష్, టి ఏ యాదిరెడ్డి , గ్రామ కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో గేదె మృతి.



ప్రజా గొంతు గా న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా వడ్డేపల్లిమండలంతనగల గ్రామంలో గుగ్గిళ్ళ నాగరాజు అనే వ్యక్తి గేదె విద్యుత్,షాక్తోచనిపోయింది.దాదాపు గేదె విలువ రూ 80,000 లు ఉంటుందని విద్యుత్ అధికారులు గుర్తించిమమ్మల్నిఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.రోడ్డుకి ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫారం కరెంటు పోలు ఎర్తులకు ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాటు చేయకపోవడమే గేద మరణానికి కారణమని బాధితులుఆరోపిస్తున్నారు.

## మంత్రి పొంగులేటి కి తృటిలో తప్పిన ప్రమాదం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. సత్తుపల్లి వెళ్తుండగా వైరా బ్రిడ్జి దగ్గర ఈ ఘటన జరిగింది.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయాణించే వాహనానికి వైరాకు సమీపంలో పంక్చర్ అయింది.హైలెవెల్ వంతెన దిగిన తర్వాత జాతీయ ప్రధాన రహదారిపై పొంగులేటి ప్రయాణిస్తున్న వాహనం వెనుక భాగంలోని ఎడమ టైరు పంక్చర్ కాగా అప్రమత్తమై కారును వెంటనే నిలిపివేశాడు.పోలీసులు, భద్రత సిబ్బంది అప్రమత్తం అయ్యారు. మంత్రి పొంగులేటిని మరో వాహనంలో పంపించారు.

## జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్

కోశాధికారి పూజర్ల సామెల్ కిరణ్ కి ఘనంగా సన్మానం
సన్మానిస్తున్న ఆత్మకూర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్థానిక సూర్యపేట అంజనపురి కాలనీ తన నివాసంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ ని కోశాధికారి పూజర్ల సామెల్ కిరణ్ నీ ఘనంగా సన్మానిస్తున్న ఆత్మకూర్( ఎస్) మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ కార్యవర్గ సభ్యులు మండల కార్యనిర్వాక అధ్యక్షులు కోట సామ్సన్ మాట్లాడుతూ జిల్లాలో ఒక మంచి ఆత్మీయమైన దైవికమైన క్రైస్తవ సమాజానికి ఉపయోగకరమైన కమిటీని జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాల పాస్టర్ లు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఒక గొప్ప పరిణామమని అన్నారు. యువకులనీ పని చేయగలిగిన వారిని ఎన్నుకోవడం జిల్లా క్రైస్తవ సమాజానికి ఎంతో మేలు కరమని తెలిపారు. జిల్లా అధ్యక్షులు మీసాల గోవర్ధన్ కోశాధికారి పూజర్ల సామిల్ కిరణ్ మాట్లాడుతూ మమ్ములను ఇంతగా ప్రేమించి మమ్మల్ని ఘనంగా సన్మానించిన ఆత్మకూరు మండల పాస్టర్స్ కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు జిల్లాలో ఉన్న క్రైస్తవ సంఘాల కోసం పనిచేసే అవకాశాన్ని కల్పించినటువంటి క్రైస్తవ సమాజపక్షంగా క్రైస్తవ అభివృద్ధి కోసం కట్టుబడి నమ్మకంగా పనిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోట సామ్సన్, ప్రధాన కార్యదర్శి కోట యోహాను, గౌరవ అధ్యక్షులు జలగం దేవిడ్రాజు, గౌరవ సలహాదారులు బొడ్డు మత్తయి, మచ్చ ఏసు పాదం, జాక్సన్ రాబట్ తదితరులు పాల్గొన్నారు.

## డీఐ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలనీ,

బాధితమహిళకునష్టపరిహారాన్ని చెల్లించాలనీ ...
అదనపుకలెక్టర్,కువినతిపత్రాన్ని సమర్పించిన బీఎస్పీ నాయకులు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాప్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



కలెక్టరేట్ గద్వాల. రంగారెడ్డిజిల్లాషాద్,నగర్పోలీస్స్టేషన్,లోదొంగతనంపేరుతోదళితమహిళపై అమానుషంగా దాడి చేసినడిటెక్టివ్,ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలని, బహుజన్ సమాజ్ పార్టీ జోగులాంబగద్వాలజిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబుడీమండ్,చేశారు.అదేవిధంగాఈఘటనకు కాంగ్రెస్పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నైతిక భాద్యతవహించాలన్నారు.కేవలం సస్పెండ్ చేసి, అటాచ్,చేస్తే,భాధితమహిళకున్యాయంచేసినట్టుకాదన్నారు.భాధితురాలు ఎస్సీకాబట్టిఅతని పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంప్రకారంకేసునమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలన్నారు.బీఎస్పీ రాష్ట్ర కమీటీ ఆదేశాల మేరకుపలుడిమాండులతోకూడినవినతిపత్రాన్ని గురువారం,జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లా అదనపుకలెక్టర్,శ్రీనివాస రావు కు యివ్వడం జరిగిందనీ ఆకేపోకు రాంబాబుఅన్నారు.అనంతరం ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. భాధిత మహిళాయొక్కఆత్మగౌరవంకిభంగంకలిగించి,అవమాన పరిచిచిత్రహింస లుపెట్టడంజరిగిందకాబట్టి, ఆయనపై అట్టెంప్ట్ మర్డర్ కేసు మరియు మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు.అదేవిధంగా బాధిత దళిత మహిళకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓ పోలీస్ అధికారి భాధిత మహిళనుహింసిస్తే,మరో పోలీస్ అధికారివిచారణ చేయదంవలనపారదర్శకతలోపిస్తుందన్నారు.కాబట్టి నిస్పాక్షపాతంగా విచారణ జరుగలంటే హై కోర్ట్,సిట్టింగ్,న్యాయమూర్తిచేవిచారణ జరుపాలని రాంబాబుఅన్నారు.బాధిత మహిళ మరియు కుటుంబానికి న్యాయం జరిగేలా రాష్ట్రప్రభుత్వం చర్యలుతీసుకోవాలన్నారు.వినతిపత్రంసమర్పించినవారిలోజిల్లాఉపాధ్యక్షులుజీ.మణికుమార్,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి,నరేష్,ఆకేపొగు బీసన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలైన పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మంజూరైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, త్రాగునీటి సరఫరా, విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు అవసరమైన టాయిలెట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, త్రాగునీరు, టాయిలెట్లు, అక్కడ ఉన్న ఇతర మరమ్మత్తులు మొదలగు పనులు చేపట్టుటకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే రూపొందించాలని, అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే కేజీబీవీలను సందర్శించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ గిరీష్ బాబు, రోడ్లు భవనాల శాఖ ఈఈ భావసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జె.బి.ఎస్ హైస్కూల్ సమస్యలు పరిష్కారించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జె.బి.ఎస్. నందు నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కారించాలని భారత విద్యార్థి సమాఖ్య ఎస్.ఎఫ్.ఐ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంపి.డి.ఎస్.యూ ల అధ్వర్యంలో పాఠశాలలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భయ్య అభిమన్యు పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్ లుమాట్లాడు తు పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దిన జే.బి.ఎస్ హైస్కూల్ నేడు సమస్యలకు నిలయంగా మారిందని పాఠశాలలో మంచినీరు లేక ఇబ్బంది అవుతుంది ముఖ్యంగా భోజనం చేసిన విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అదేవిధంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కోగా విద్యార్థినీలు మానసిక ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారని హామీలతో కాలం గడిపె పాలకులు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడంలేదని విద్యశాఖ ఉన్నతాధికారుల దృష్టిలేఖనే పట్టణ నడి ఒడ్డున గల పాఠశాల సమస్యలకు నిలియంగా మారిందని తక్షణమే పాఠశాల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్, రాము, నాగరాజు, సందీప్, విష్టు తదితరులు పాల్గొన్నారు.

## రూల్స్ అతిక్రమిస్తే కేసులు తప్పవు..

జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి..
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పట్టణ సీఐ వరగంటి రవి, ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సరైనవాహన ధ్రువపత్రాలు లేని వాహనాలతో పాటు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ వరగంటి రవి, మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపిన కేసులు నమోదు చేస్తామని త్రిబుల్ రైడ్ చేస్తే పెనాల్టీ తో పాటు కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారికి వాహనాలు ఇవ్వకూడదని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, తెలిపారు. గురువారం నిర్వహించిన తనిఖీల్లో సుమారు 60 వాహనాల వరకు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వాహన యజమానులతో సిఐ మాట్లాడి నెంబర్ ప్లేట్ లేని వాహనదారులకు జరిమానా విధిస్తూ త్రిబుల్ రైడ్ చేసిన వారిని సైతం కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించారు ఇంకొకసారి ఇలాంటివి పునరావృతం అయితే జరిమానా తో పాటు కేసు నమోదు చేసి జైలుకు పంపించాల్సి ఉంటుందని సిఐ వరగంటి రవి, వాహన యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, ఎస్సై %% వివేక్. తో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు...

# పెద్దపల్లి ఎంసిహెచ్ ఆసుపత్రిలో టిఫ్ఫా స్కానింగ్ సేవలు ప్రారంభం...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





పెద్దపెల్లి జిల్లాలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో గర్భిణీ స్త్రీల కొరకు టిఫ్ఫా స్కానింగ్ సేవలు ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో టిఫ్ఫా స్కానింగ్ కేంద్రాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ గురువారం ప్రారంభించారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి మెడికల్ సూపరింటెండెంట్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ రాజశేఖర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అవసరమైన స్కానింగ్ నిర్వ హించేందుకు టిఫ్ఫా స్కానింగ్ యంత్రాలు ఉపయోగ పడతాయని, పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన టిఫ్ఫా స్కానింగ్ యంత్రాన్ని అవసరమైన గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని,ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఉచితంగా టిఫ్ఫా స్కానింగ్ చేయడం జరుగుతుందని, బయట స్కానింగ్ చేయించుకొని అనవసరపు డబ్బులు ఖర్చు చేసుకోవద్దని, కలెక్టర్ పిలుపునిచ్చారు. టిఫ్ఫా స్కానింగ్ యంత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సీనియర్ వైద్యులు డాక్టర్ వాసు దేవ రెడ్డి,ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, రేడియాలజీ వైద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్యారాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు

సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )ఆగస్టు 8 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి భవన్, ఆగస్టు 8, 2024 సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం గడువును ఈ నెల 12 తేదీ వరకు పొడిగించినట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటన ఇందులో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధిస్తే సింగరేణి తరపున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా గత నెల 20వ తేదీన ఈ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 6వ తేదీ వరకు గడువు విధించడం జరిగింది. అయితే గడువు పొడగించాల్సిందిగా అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12 వ తేదీకు పెంచినట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సింగరేణి వెబ్సైట్ %ంఎెశ్రీఎఱఅవం.ఉశీఎ % ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

పెద్దపల్లి పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చీకురాయి రోడ్డు వద్ద ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ.ఎన్ .సీ రిజిస్ట్రేషన్, ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు, వైద్య పరీక్షల నిర్వహణ, రిఫరల్ కెసులు, అవుట్ పేషంట్ వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రిఫర్ చేసిన కేసులను ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద వచ్చే మహిళలకు అవసరమైన అన్ని పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ మహిళల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ఔట్ పేషంట్ రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారి డాక్టర్ స్వప్న, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పాఠశాలలను సందర్శించడం జరిగింది



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

బిఆర్ఎస్వి టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు విద్యోదయ పాఠశాల సందర్శన నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పుడు విద్యార్థులకు వెన్నుదండగా ఉంటామని విద్యార్థులకు మనోధైర్యం నింపడం జరిగింది దానితోపాటు విద్యార్థులు చెప్పిన పలు సమస్యలపై భవిష్యత్తులో ఆ సమస్య పరిష్కారం దిశగా కార్యక్రమాలు చేపడతామని విద్యార్థులకు హామీ ఇవ్వడం తో పాటు కెమిస్ట్రీ లెక్చర్ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే కెమిస్ట్రీ లెక్చరర్ ను కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది విద్యోదయ పాఠశాలలో విద్యార్థులతో పలు విషయాలను చర్చించడం జరిగింది అందులో భాగంగా విద్యార్థుల నుండి అధిక ఫీసులు వసూలు చేస్తున్నారా సమయానికి క్లాసులు నిర్వహిస్తున్నారు బీఈడీ చేసిన ఉపాధ్యాయులతో బోధనాలను కొనసాగిస్తున్నారా ఆటల సమయం ఇచ్చి పీఈటీని నియమించారా లేదా హాస్టల్లో భోజన సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటామని సమస్య ఉన్న మాకు చెప్పగలరని వారికి మనోధైర్యాన్ని నింపడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు అప్పని హరీష్ వర్మ చింతల కౌశిక్ పనికారి రమేష్ రాపర్తి అరవింద్ ఓలాల శ్రీకాంత్ యారా సుమన్ వీరారపు నాగ హనుమ పసుల బన్నీ పోతన వేణి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి.




హుజురాబాద్ బార్ అసోసియేషన్.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జనగామ పట్టణంలో న్యాయవాద దంపంపతులపైదాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం హుజురాబాద్ కోర్టు ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద దంపతులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. పోలీసుల దాడిని వ్యతిరేకిస్తూ గురు, శుక్రవారాలు న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియన్ ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి,సీనియర్ న్యాయవాదులు వీరసేనారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి,బండి కళాధర్,పులుగు లింగారెడ్డి, బండి రమేష్, నక్క సత్యనారాయణ, ఆకులశ్రీనివాస్, ముషం మౌనిక, విక్రం. రవితేజ, ప్రవీన్, కుమారస్వామి, మాధవి, సరిత, దివ్య, లింగమూర్తి, దేవయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# మార్కెట్ వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించండి.

మంత్రి పొన్నంకు వినతి,బుర్ర కుమార్ గౌడ్....
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కొత్తకొండ దేవస్థానం వీరభద్ర స్వామి దేవాలయంలో కలిసి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పదవి కల్పించాలని జమ్మికుంట పట్టణ మాజీ ఉపాధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పార్టీలోనే కొనసాగుతూ ఎన్ని అడ్డంకులు అవాంతరాలు వచ్చిన పార్టీని వీడకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేశానని, ఉప ఎన్నిక సమయంలో ఎవరెన్ని ప్రలోభాలకు గురి చేసిన పార్టీ సంక్షేమమే ధ్యేయంగా పనిచేశానని, కార్యకర్తలను తయారు చేశానని పార్టీ కష్టకాలంలో బూత్ లెవెల్ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు అందర్నీ సమన్వయం చేసి పార్టీ సంక్షేమం ధ్యేయంగా పని చేశాను అని అన్నారు. రైతు సమస్యల పై బహిరంగంగా నిలదీసినందుకు అప్పటి ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి హేళన చేశారని, అయినప్పటికీ కూడా రైతుల, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల సమస్యల పట్ల అనేక సందర్భాలలో అప్పటి అధికార పార్టీ టిఆర్ఎస్ తో కొట్లాడినట్లు గుర్తు చేశారు. తన విజ్ఞప్తిపై రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి



స్వచ్ఛతనం..పచ్చదనం.. నిరంతర ప్రక్రియ
చాకల్ పల్లి పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరిగ్రామ మాజీ సర్పంచ్ శేఖర్
ప్రజా గొంతుక చౌడాపూర్:

స్వచ్ఛదనం పచ్చదనం ద్వారా పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ కృషి చేయాలని చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి, గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ అన్నారు.గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమాన్ని చాకల్ పల్లి గ్రామం లోని పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై కాలనీలను శుభ్ర పరుస్తూ పిచ్చి మొక్కలను తొలగించి పళ్ళ మొక్కలు,పూల మొక్కలను నాటాలని,ప్రతి కాలని పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని,తడి- పొడి చెత్తను వేరు చేసి కాలనీలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పడాలని,స్థానిక పాఠశాలలో శుభ్రత పాటిస్తూ తగిన జాగ్రత్తలు సూచనలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి, మాజీ సర్పంచ్ శేఖర్, జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు అరుణ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్యం, గౌరమ్మ,సుధాకర్,నరసింహులు బుచ్చయ్య,శ్రీనివాసులు మరియు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనం నుండి తహసిల్దార్ కార్యకలాపాలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ కార్యకలాపాలు ఇకనుంచి నూతన భవనంలో కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న నూతన భవనాన్ని కలెక్టర్ ప్రారంభించి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆ నూతన భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం తహసిల్దార్ కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని, ఇక నుంచి తహసిల్దార్, జాయిన్ సబ్ రిజిస్టర్ సేవలు నూతన భవనం నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థలో ఆరేపల్లి ప్రభుత్వ పాఠశాల "తన నిధులతో మరమ్మతులు చేయిస్తానని హామీ"



–వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు
వరంగల్, ఆగస్టు 08 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని అరెపల్లె గ్రామ ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు ఉందని స్థానిక నాయకుల సమాచారం మేరకు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి పాఠశాల నా యొక్క నిధుల నుంచి తక్షణమే మరమ్మతులు చేయిస్తానని తెలియజేసి అనంతరం అరేపల్లె గ్రామ రైతులు పొలాలకు వెళ్లడానికి కెనాల్ కాల్వ పై బ్రిడ్జి ఏర్పాటు కోసం స్థానిక నాయకులతో కలిసి సందర్శించి అధికారులతో మాట్లాడి త్వరలోనే బ్రిడ్జి నిర్మించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభరాణి – అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దె పెద్దన్న, గాదె రాము, సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసే నాయకుల కే ప్రధాన్యం.నల్లపు దుర్గ ప్రసాద్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు చర్ల జరగబోయే అనేక మంచి కార్యక్రమాలపై కాంగ్రెస్ జిల్లా టి పి సి సి సభ్యులు నాయకులు నల్లపు దుర్గ ప్రసాద్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ ఆవుల పుల్లారావు వారి బృందంతో కలిసి చర్చించారుచర్చలు భాగంగా రెండో విడత దళిత బంధు కాంగ్రెస్ పార్టీ వెన్నెనక ఉండి పార్టీకి కష్టపడే కార్యకర్తలకు నాయకులకు ముందే చేయూత ఆ పైనే ఎవరికైనా పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి ఉంటామని చెప్పిన దుర్గన్న.లింగాపురంలో ఇరవాగు వంతెన బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే ఏర్పాటు చేస్తామని. కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి దాసుకున్న దోచుకున్న డబ్బులు తీసి రోడ్డు త్వరలోనే వేస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు 2 లక్షల రుణమాఫీ చేశారు.త్వరలోనే ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్క నీరు పేద కుటుంబాల కళ్ళల్లో ఆనందం చూసే ఒకే ఒక్క ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్లు జీరో బిల్లుతో ప్రతి పేద కుటుంబంలో వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలు బస్సులో ప్రయాణించాలంటే ఖర్చుతో కూడిన ప్రయాణం మన కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకుంటున్నారు ఈ కార్యక్రమంలో.లింగాపురం గ్రామ అధ్యక్షుడు మేడబత్తిని వాసు బాబు.గ్రామ ఉపాధ్యక్షులు చల్ల పవన్ కుమార్.లింగాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులుచల్ల సంతోష్.తడికల లక్ష్మి విజయ నరసింహారావు.తడికల నరేష్ (నాని) జక్క తేజ.తడికల సాయిబాబా.గుర్రం రత్న కుమారు.కట్ట బబ్బులు. పాల్గొన్నారు

## దేశ ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం గొప్పది

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరేష్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



లక్షలాది మాదిగల సమక్షంలో ఎస్సీ వర్గీకరణ అంశం పట్ల స్పష్టమైన వైఖరిని తెలియజేయడమే కాకుండా, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న దేశ ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం గొప్పదని ఎమ్మారర్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల నరేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్గీకరణ కోసం పాటుపడ్డ మందక్రిష్ణ మాదిగకు ఈనెల 13న స్వాగత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం నరేష్ మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ త్యాగఫలమే ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పని అన్నారు. మాదిగ వర్గీకరణకు సానుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. 30యేళ్ళుగా మందకృష్ణ వర్గీకరణ కోసం చేసిన పోరాటం నేటికి సాకారమైందని అన్నారు. తీర్పు అనంతరం మొదటిసారిగా హైదరాబాదుకు వస్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగ సోదరులను అధికసంఖ్యలో తరలిస్తున్నట్లు నరేష్ వివరించారు.

## 3వ డివిజన్ లో కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు "ధ్రువీకరణ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే"



స్వచ్ఛతనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు
వరంగల్, ఆగస్టు 08 (ప్రజా గొంతుక):

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మిక మండలి వారి సౌజన్యలతో గురువారం 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేస్తున్న వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేసి కుట్టుమిషన్స్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డివిజన్ ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా ఎలా జాగ్రత్తగా ఉండాలో తెలియజేస్తూ.. ర్యాలీగా ఊరిలోని కుంటల దగ్గరికి వెళ్లి ఆయిల్ బాల్స్ వేసి ప్రజలందరూ.. తమ నివాసాల దగ్గర నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శిభారాణి – అనిల్ కుమార్, ఏనుమాముల సీఐ పులి రమేష్, ఏడి, శిక్షణ ట్రైనర్, స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పేద అమ్మాయి పెండ్లికి సహాయం అందించిన లయన్స్ క్లబ్...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో తండ్రి లేని పేదింటి అమ్మాయి పెళ్లి ఖర్చుల కొరకు గాను క్లబ్ సభ్యుల ఆర్థిక సహకారంతో 14,000/- రూపాయలను అందించడం జరిగింది. చందపల్లి గ్రామానికి చెందిన (చిట్టవేన అనూష) తండ్రి గతంలోనే మరణించారు. నీరుపేద కుటుంబానికి చెందిన చిట్టవేన కనకలక్ష్మి తన మూడవ కుమార్తె అనూష పెండ్లి ఖర్చుల కొరకు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ని సహాయం అర్తించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యుల ద్వారా జమ చేసిన డబ్బులు మొత్త%శీ% 14,000/- రూపాయలను ఈ రోజు అనూష కి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేశ్, సెక్రటరీ బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ లయన్ మీసాల సత్యనారాయణ, సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ కొమ్ము తిరుపతి, లయన్ ఎద్దు శంకరయ్య, లయన్ వనపర్తి శ్రీనివాస్, లయన్ కె.మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ రాష్ట్ర మావోయిస్ట్ పార్టీ శబరి ఏరియా సభ్యుడుయిన వేట్టీ లక్ష్మయ్య కల్లు తండ్రి లింగయ్య, 22 సం, కిస్టారంపాడు, చర్ల మండలం మరియు ఛత్తీస్గఢ్ రాష్ట్ర మావోయిస్ట్ పార్టీ గొల్లపల్లి సభ్యుడైన మల్లం దేవ తండ్రి ముత్త, 32 సం, . సింగారం గ్రామం, గొల్లపల్లి పిఎస్, సుక్మా జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం అను ఇద్దరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141 అండ్81 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది.వెట్టి లక్ష్మయ్య కల్లు 2021 సంవత్సరంలో మావోయిస్ట్ పార్టీకి చెందిన వెట్టి దేవ ఏ బాలు అనే చర్ల శబరి ఏరియా మిలీషియా కమాండర్ దగ్గర మిలీషియా సభ్యుడిగా చేరాడు, మిలీషియా సభ్యుడిగా ఉంటూ మావోయిస్ట్ పార్టీకి నిత్యావసర వస్తువులు మరియు పార్టీ ఆదేశించిన పనులను చేస్తూ పార్టీలో సభ్యుడిగా ఉన్నాడు. 2022 వ సంవత్సర అక్టోబర్ నెలలో దళసభ్యుడిగా ప్రమోషన్ పొంది కొన్ని రోజులు ఆజాద్ కు గార్డ్ గా పని చేశాడు. తర్వాత కొన్ని రోజులు చర్ల ప్లటూన్ లో దళసభ్యుడి గా కొనసాగాడు. 2023 సంవత్సరంలో శబరి ఏరియాకి బదిలీ అయ్యి ఇప్పటి వరకు శబరి ఏరియా దళసభ్యుడిగా పనిచేసాడు.మల్లం దేవ 2007 సంవత్సరం నుండి 2015 వరకు మావోయిస్ట్ పార్టీకి చెందిన బాలల సంఘంలో పనిచేశాడు. 2015 వ సంవత్సరం లో మడకం ఉంగల్ ఏ ఎర్రాల్ అనే గొల్లపల్లి మిలీషియా కమాండర్ దగ్గర సభ్యుడిగా చేరాడు. 2017 లో మిలీషియా కమాండర్ గా ప్రమోషన్ పొందాడు. 2020లో దళసభ్యుడిగా పదోన్నతి పొంది ఇప్పటి వరకు గొల్లపల్లి నందు దళసభ్యుడిగా పనిచేసాడు. గొల్లపల్లి కమాండెర్ ఎర్ర దాదా మరణాంతరం, ఇతను ఇంచార్జిగా పనిచేసినాడు.

## ఆర్థిక సహాయం అందజేసిన కుల సంఘ సభ్యులు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 08/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన అన్నేబోయిన శ్రీనివాస్ రేణుక దంపతుల పెద్ద కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న ముదిరాజ్ కులస్తుల సంఘ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 8000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించేసి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం పెద్దమనిషి బోయిని కుమారస్వామి,సభ్యులు ప్రసాద్ ,కిరణ్, రవి,రఘుపతి,రాజేందర్ సదయ్య, తిరుపతి, రాజు,కిషోర్,వెంకటేష్,రాజు, రఘు,పైడి,రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ సంఘాలను బలపరిచి రైతులను ఆదుకోండి

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
వరంగల్, ఆగస్టు 08 (ప్రజా గొంతుక):



గురువారం పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ రైతు సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమాల మీద పలు సూచనలు చేయడం జరిగింది. గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంఘాలను బలపరిచి రైతులను ఆదుకున్న తీరుని రైతు సంక్షేమాల గురించి వివరంగా వివరించి. దేశానికి వెన్నుముక అయినా రైతులను వారి సంక్షేమ సంఘాలను ఆదుకోవాల్సిందిగా కోరుతూ.. బడ్జెట్లో నిధులు కేటాయించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై రవికుమార







ప్రజా గొంతుక న్యూస్ గంగారం:

గంగారం మండలం తిరుమలగండి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకమ్మ గుంపు గ్రామ ప్రజలంతా విష జ్వరాలతో బాధపడుతున్నారని తెలుసుకొని గంగారం ఎస్సై రవికుమార్ గ్రామానికి వెళ్లి దానికి గల కారణాలను గుర్తించి రోడ్ల వెంట పశువుల కొట్టంలో బురద పేరుకొని నిల్వ ఉన్న నీటిలో చెత్తాచెదారం చేరడం వల్ల దోమలు, క్రిమి కీటకాలు చేరి విష జ్వరాలు ప్రబలాయి అని గుర్తించి వెంటనే బురదను, చెత్తను తొలగించి అవసరం ఉన్న చోట మొరం మట్టి పోయించడం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామంలో ప్రతి ఇంటి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లించి, వైద్య సిబ్బంది సహకారంతో డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామస్తులతో మాట్లాడుతూ వర్షాకాలంలో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలని కలుషిత నీటిని తాగవద్దని, ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష చేయించుకుని తగిన మందులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించడం జరిగింది. గ్రామంలో ఏ ఇబ్బంది ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సమస్య పరిష్కారానికి

## ములుగులో కేరళ వయనాడ్ వరద భాదితులకు, సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 8: ఇటీవల కేరళ రాష్ట్రము, వయనాడ్ వరద భాధితులకు సిపిఎం ఆధ్వర్యంలో, ములుగు జిల్లా కేంద్రం లో 3785రూపాయలు విరాళాలు సేకరించారు.ఈ విరాళాలు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపడం జరిగింది అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వెంకట రెడ్డి మాట్లాడుతూ కేరళ లలో సంభవించిన వరదల వలన నష్టపోయిన వారిని కేంద్రం అన్నివిధాలా ఆడుకోవాలని అన్నారు.అలాగే యావత్ దేశ ప్రజలందరూ కేరళ వరద భాదితులకు అండగా నిలవాలని అన్నారు.ఈ రోజు విరాళాలు అందించిన వ్యాపారులందరికి ధన్య వాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, ములుగు మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, వెంకటాపుర్ మండల కార్యదర్శి అలవాల ఐలయ్య, గుండెబోయిన రవి గౌడ్, కలువల రవీందర్,రెడ్డి సంపత్, మహేష్, దేవేందర్, సాదు రాకేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఉద్యమిద్దాం!

**కార్యదర్శి తోకల రమేష్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**




గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది ఈ ధర్నాకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ,,రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్లు, ఇళ్ళు స్థలాలు, తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారు. వృద్ధులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయి. పెండ్లిలయ్యి వేరుపడి అరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటి కోసం అలమటిస్తున్నారు. కేసీఆర్ ఊరికు దూరంగా కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఎందుకూ పనికిరాకుండా పోయాయి ఎవరో ఒకరిద్దరికే అవి లభించాయి అలానే కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు లేక 10 సంవత్సరాలకేసీఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్గానాలు వేసింది ఆరు గ్యారంటీలు, ఇంకా ఎన్నో హామీలు మానిఫెస్టోలో ఇచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నెలలు పూర్తి కావస్తున్నది. ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కలిపిస్తున్నది. రైతుల, వ్యవసాయ కార్మికుల, విద్యార్థుల, యువజనుల, మహిళల తదితర అన్ని వర్గాల ప్రజలు సమస్యలు అనేకం వున్నాయి. వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి రక్షించడానికి ఎం.ఎస్.పి కోసం కేంద్రంతో కొట్లాడటంతో పాటు, అన్ని రకాల పంటలకు బోనస్ వున్నది పాత, కొత్త రుణాలు మాఫీ చేయడంతోపాటు కొత్త రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ కార్మికుల కోసం చట్టం అమలు చేయాలి. వారికిస్తానన్న 12 వేల పెన్షన్ కూడా అమలు చేయలేదు. నిరుద్యోగ ఖాళీలన్నింటిపై శ్వేతపత్రం ప్రకటించి వారికి కా క్యాలెండర్ ప్రకటించి భర్తీ చేయాలి. విద్యార్థుల స్కాల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు సంబరాల తరబడి పెండింగ్లో వున్నాయి. వాటిని విడుదల చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. గ్రామ పంచాయితీల పనులకు బిల్లులు విడుదల చేయక పోవడం మూలంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నది. ఆరోగ్యశ్రీ బిల్లులు రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పోడు భూముల సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. ధరణి సమస్యలు రైతులను ఇంకా వేధిస్తున్నాయి. కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం ప్రజా డిమాండ్ల పరిష్కారం కోసం తక్షణమే పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ డిమాండ్ల సాధన కోసం సీపీఐ ఎం.ఎల్.మాస్ ప్రజా పంథా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి ఆందోళనలు నిర్వహించాలనిభావించింది దానిలో భాగంగానే పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రజలంతా పోరాటపాట పట్టాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి,పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గా మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న,జిల్లా నాయకులు ఆడెపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, పెంద్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, పిడిఎస్యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ పిడి ఎస్ యు జిల్లా ఉపాధ్యకుడు బదావత్ సన్నీ మార్త రాద,బండి అశోక్ గౌడ్ తిగుట్ల నవీన్, గోర్క శ్రీనివాస్ గౌడ్, కందుల రాజయ్య, పొన్నగంటి రాజయ్య, అందె సతీష్, కలవల రాయమల్లు, నాని జానీ, దోత్తుల హనుమయ్య, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ( నేతకానీ ) లకు తీవ్ర అన్యాయంగా మారిన ఎస్సి వర్గీకరణ

రాష్ట్రములో యస్ సి వర్గీకరణ వల్ల ఉపకులం ఐన నేతకాని కులానికి తీవ్ర అన్యాయందీనిపై పోరాటం చేస్తాం
నేతకానీ మహర్ హక్కుల పరిరక్షణ సంఘ%శీ% రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగొండ కాంతారావు



మంగపేట // ప్రజా గొంతుక // ఆగష్టు (08) : సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ కొరకు ఇచ్చిన తీర్పు వలన రాష్ట్రం లో ఉన్న నేతకానీ కులానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది అని తెలంగాణ నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగొండ కాంతారావు అన్నారు.తెలంగాణ రాష్ట్రములో యస్ సి వర్గీకరణ చేయటం వలన యస్ సి ఉపకులం ఐన మా నేతకాని కులానికి తీవ్ర అన్యాయం జరుతుంది అని రాష్ట్రములో అనేక నియోజక వర్గాలలో మా జాతి ప్రజలు 18 నుండి 20 లక్షల జనాభా ఉన్నాము అని.జనాభా నిష్పతి ప్రకారం మాకు రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు.అన్ని రంగాలలో జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని తెలుపుతున్నాము గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పార్లమెంట్ ఎన్నికలలో మా జాతి ప్రజలను ఉద్దేశించి గుర్తించి మాకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాను అని మాట ఇచ్చారు అని.వెనుక పడ్డ మాకులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వాలని తెలియపర్చుకుంటున్నాము అదేవిదముగా ప్రభుత్వ పతకాలలో మా కులస్తులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది అని జనాభా ప్రకారం ఇస్తేనే మాకు న్యాయం జగగుతుది అని ప్రభుత్వానికి సంబ%శీ%దిత అదికారులకు మా సంఘం తరుపున తెలియచేస్తామని.ఏజెన్సీలో నేతనీలకు సమాన హక్కులు వచ్చే అంతవరు పోరాటాలు చేస్తామని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలను దిగొండ కాంతారావు హెచ్చరించారు ఈ సమావేశం లో కాంతారావు నేతకానీ కులస్థులు పాల్గొన్నారు.

# సి.ఏం. ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన... ఎమ్మెల్యే విజయరమణ రావు

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**







అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక సహాయం కింద సి.ఏం సహాయక నిధి చెక్కులను గురువారం ఓదెల మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ఓదెల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 147 మంది లబ్ధిదారులకు రూ.36,79,500 /- (ముప్పై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల రూపాయల) విలువ గల సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తదుపరి ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం- పచ్చదనం మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యేఈ సంధర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,,ఓదెల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులను సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి రూ. 36,79,500 /- (ముప్పై ఆరు లక్షల డేబ్బై తొమ్మిది వేల ఐదు వందల రూపాయల ) విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అని అలాగే గత బి.అర్.ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫి పెద్ద బోగస్ అని విమర్శించారు పేదల పక్షాన కొట్లాడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా 1,50,000 వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని మిగిలిన రైతులకు కూడా ఆగస్టు 15 తారీకు లోపు, రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను మొత్తం మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. 2014 సంవత్సరంలో ఏర్పాటైన బీఆర్ఎస్ గవర్నమెంట్ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని,టిఆర్ఎస్ గవర్నమెంట్ హయాంలో,రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల రూపంలో రైతుల రక్తాన్ని తాగారని అన్నారు. దేశంలో ఉన్న బిజెపి పార్టీ కూడా ఏ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేయలేదని, అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని అన్నారు. దాదాపు 31 వేల కోట్ల రూపాయలను రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు.త్వరలోనే నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

కామారెడ్డి డిక్లరేషన్
స్థానికఎన్నికలు-బీసీలకు 42 %రిజర్వేషన్లు అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం,

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: హైదరాబాద్ సోమజిగూడా ప్రెస్ క్లబ్ నందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతు ల నరేందర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మేధావులు, ప్రజాస్వామిక వాదులు, బీసీ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు హాజరౌతున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ముదిరాజ్ సమాజ్ పోస్టర్ ఆవిష్కరణ...

ప్రజా గొంతుక న్యూస్,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహా దారు వేం నరేందర్ రెడ్డి గచ్చిబౌలి లో వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసిన చెందిన తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్. అనంతరం వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ యొక్క పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గా దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ ల యొక్క సమస్యలు ,మరియు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజ్ లను బీసీ డి(%ణ% )నుండి బీసీ ఎ (%ూ% ) కి మార్చాలని తెలియజేయడం జరిగింది .మీ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని సానుకూలం గా స్పందించిన వేం నరేందర్ రెడ్డి గారి కి కృతజ్ఞతలు . ఈ కార్యక్రమంలో దారం యువరాజ్ ముదిరాజ్ తో పాటు,రాజు ముదిరాజ్ ,భాస్కర్ ముదిరాజ్,సంతోష్ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**-ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి**

**-ముఖ్యఅతిథిగా హాజరైనమాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**-వన మహోత్సవంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటారు**

వరంగల్, ఆగస్టు 8 (ప్రజా గొంతుక):

ధర్మసాగర్ మండలానికి చెందిన 107 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 30లక్షల 60 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. వ్యవసాయం దండగ కాదు, పండుగ అని రాష్ట్ర ప్రభుత్వం నిరూపిస్తున్నదని వెల్లడించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా 2లక్షల రూపాయలలోపు రైతు రుణ మాఫీ జరుగబోతుందని తెలిపారు. తెలంగాణలో 31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా ఇంత వరకు ఇన్ని వేల కోట్ల రూపాయలకు రైతుల కోసం కేటాయించలేదన్నారు. ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయిందన్నారు. వచ్చే నెలలో ఎకరానికి 7,500 రూపాయల చొప్పున రైతు భరోసా అందజేయబోతున్నామన్నారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తూ.. అభివృద్ధి పనులను చేపడుతూ.. అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై దాడి

**ముగ్గురు వ్యక్తుల అరెస్టు చేసిన ఎస్సై శ్రావణ్ కుమార్.**

**ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామం లో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన సుల్తానాబాద్ పోలీసులు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో రేగడి మద్దికుంట లో డబ్బులతో బెట్టింగ్ పెట్టి మూడు పత్తాల ఆట ఆడుతున్న స్థావరంపై దాడి చేయగా,ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. నిందితుల వివరాలు సిరికొండ మహేష్ (25) రేగడి మద్దికుంట, మామిడి మహేందర్ (37) అల్లీపూర్, బొంత వెంకటేష్ (35) సుద్దాల గ్రామాలకు చెందినవారు. నిందితుల నుండి 52 పేక ముక్కలు, మూడు మొబైల్ ఫోన్ లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని ,వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ లు తిరుపతి నాయక్, రమేష్ ,రాజు పాల్గొన్నారు

**వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందించిన సామాజికవేత్త**

# కోడూరు శివకుమార్ గౌడ్

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,

కొన్నే గ్రామంలో గత నెల రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి పడి కాలు విరిగిన కురాము ఉమేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం 5000ఐదువేల రూపాయలుకోడూరుశివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు, ఆర్థిక సాయం అందించినందుకు గాను కురాము వెంకటయ్య వారి కుటుంబం శివకుమార్ కి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కొప్పురపు రమేష్ రెడ్డి తేలు కిష్టయ్య చెవిటి రామయ్య తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛదనం - పచ్చదనం

## మొక్కలు నాటిన సీఐ,ఎస్ఐ

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



మొక్కలుపెంచడంవల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అంటూ స్వచ్ఛదనం - పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని సీఐ సాయి రమణ ,ఎస్సై సతీష్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి వాటికి నీళ్లు పోశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని.. పచ్చదనం, పరిశుభ్రతతో గ్రామాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, పాఠశాలల చుట్టుపక్కల, పొలాల వద్ద, ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు, పడమటి కేశవాపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ ,అఖిల్ మాల , కర్రె నరేష్, అభి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన అభి గౌడ్

**ప్రజా గొంతుక/ జనగామ**



అడవికేశాపూర్ రత్నాల భాయ్ తండా గ్రామానికి చెందిన బానోతు గణేష్ గారి కుమారుడు 1తరగతి చదువుతున్న బానోత్ వరుణ్ తేజ్ పాఠశాలకి వెళ్లి వస్తూ అదే పాఠశాల బస్సు కింద పడి మరణించగా యూత్ కాంగ్రేస్ జనగామ జిల్లా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న, ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇప్పటకైన ప్రైవేట్ పాఠశాలల బస్సులు జాగ్రత్తగా నడిపి పిల్లల ప్రాణాలకి ఎటువంటి హాని జరగకుండా చూసుకోవాలని కోరారు. ఆర్టీవో గారు పాఠశాలల బస్సులని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్.ఎల్.సి నాగపూరి రాజలింగం కుమారుడు నాగపూరి కిరణ్ కుమార్, జనగామ మండల యువజన కాంగ్రేస్ అభ్యర్థి బాల్నే నరేష్, మాజీ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భిక్షపతి, జనగామ మండల ఉపాధ్యక్షులు బన్సీ నాయక్, జనగామ మండల కార్యదర్శి తొట్టె నరేందర్, మాజీ మండల ఉపాధ్యక్షులు గుజ్జుల మధు, సీనియర్ నాయకులు ఉటుకురి సారయ్య, ఎర్రకుంట తండా గ్రామ శాఖ అధ్యక్షుడు రామవత్ శ్రీకాంత్, బతిని నిఖిల్, బలరాం నాయక్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపల్లి అశోక్, జ్యోతి బాస్, యాసరపు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.